# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 18 డిసెంబర్ 2023 16 పేజీలు




## ఘనంగా జాతీయ పెన్షనర్స్ దినోత్సవ వేడుకలు




2లో...

## వాణిజ్య శాఖలో
# అవినీతి మాయ

ప్రభుత్వ ఆదాయానికి గండి

ఆడిటర్లను మచ్చిక చేసుకున్న వ్యాపారులు

సుమారు 300 కోట్ల జిఎస్‌టి ట్యాక్స్ ప్రభుత్వాదాయానికి గండి

కొన్ని నెలల నుండి గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న వ్యవహారం

పసిగట్టిన వాణిజ్య పన్నుల ఉన్నతాధికారులు

కార్యాలయ తనిఖీలల్లో బయటపడ్డ అవినీతి

ఆడిటర్‌ను తన అసిస్టెంట్‌ను, ప్రభుత్వ అధికారిని హైద్రాబాద్‌కు తరలింపు

అవకతవకలపై కొనసాగుతున్న విచారణ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వాణిజ్య పన్నుల శాఖ ఉన్నతాధికారులు జగిత్యాల వాణిజ్య పన్నుల శాఖల్లో జరుగుతున్న అవకతవకలను పసిగట్టి తనిఖీలు చేయడంతో బండారం బయట పడింది. గతకొన్ని నెలలుగా జరుగుతున్న ఈ తతంగం ఇప్పటికీ ఎగవేసిన జిఎస్‌టి ట్యాక్స్ 280 నుండి 300 కోట్ల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. జగిత్యాల జిల్లాలో అనేక రకాల వ్యాపారాలు నిర్వహిస్తుంటారు. కేంద్ర ప్రభుత్వం వ్యాపారుల వద్ద నుండి వస్తువులను బట్టి 18 శాతం జిఎస్‌టి పన్నులు వసూలు చేస్తుంది.



2 లో..

## మంథని ప్రజలకు
# రుణపడి ఉంటా



కాంగ్రెస్ ప్రభుత్వంలో అందరికి న్యాయం జరుగుతుంది

ఆరు గ్యారెంటీ పథకాల అమలుకు కట్టుబడి ఉంటాం

మంత్రి శ్రీధర్‌బాబుకు మంథనిలో ఘనస్వాగతం

2 లో..

మంథని - ప్రభాతవార్త: తనపైన తన కుటుంబంపైన నమ్మకంతో తనను ఐదవ సారి ఎమ్మెల్యేగా ఎన్నుకున్న నియోజకవర్గం ప్రజలను తాను ఎల్లప్పుడు రుణపడి ఉంటానని తాను ఎన్నికల సమయంలో ఇచ్చిన హామిలన్నింటిని నెరవవేర్చే విధంగా పనిచేస్తానని మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి తొలిసారిగా మంథనికి వచ్చిన సందర్భంగా ఆయనకు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.

## కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ మోస్ట్ వాంటెడ్ లిస్టులో
# జగిత్యాల యువకుడు



2లో...

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ఎన్ఐఏ లిస్టులో జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన అబ్దుల్ సలీం అనే యువకుడు ఉండడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాలో యాక్టివ్‌గా పనిచేస్తున్న జగిత్యాల జిల్లా ఇస్లాంపురకు చెందిన అబ్దుల్ సలీంని మోస్ట్ వాంటెడ్‌గా ప్రకటించిన ఎన్ఐఎ.

## శాంతి భద్రతల పరిరక్షణ కోసమే
# కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం


### వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి

**చందుర్తి, ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణ కోసమే జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వేములవాడ డీఎస్పీ నాగేంద్ర చారి అన్నారు. చందుర్తి మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని సనుగుల (గంగిరెద్దుల) కాలనీలో ఆదివారం పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించారు.



16 లో..

# మంథని ప్రజలకు రుణపడి ఉంటా







మొదటి పేజి తురువాయి..

మంథని నియోజకవర్గం ప్రారంభం గొల్లపల్లి నుండి మంథని వరకు కాంగ్రెస్ నాయకులు భారీ స్వాగత ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా మంథని మండలంలోని అక్కెపల్లి నుండి కాం గ్రెస్ నాయకులు మంత్రి శ్రీధర్‌బాబును భారీ కాన్వాయ్ ద్వార మోటర్‌సైకిళ్లతో ర్యాలీగా మంథనికి తీసుక వచ్చారు. మంథపట్టణంలోని పెట్రోల్‌బంక్ నుండి పట్టణంలోని గాంధీచౌక్ వరకు వేలాది మంది కార్యకర్తలు ఆయనకు భారీ స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన అంబేద్కర్ చౌరస్తాలో కార్యకర్తలు అభిమానులను ఉద్దేశించి మాట్లాడారు. మంథని నియోజకవర్గం ప్రజలకు తాను ఎల్లప్పుడు రుణపడి ఉంటానని వారు తనపైన తన కుటుంబం పైన చూపిన అభిమానాన్ని మరువలేమన్నారు. తనకు మంథని నియోజకవర్గం ప్రజలకు సేవ చేసుకునే అవకాశం 5వ సారి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో అధికార పార్టీవారు చేసిన విధంగా కాం గ్రెస్ నాయకులు కార్యకర్త్తలు వ్యవహరించరని ప్రజల అభిమానాన్ని చూరగొనే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త ఉంటాడన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి అధికారులు పూర్తిగా సహకరించాలన్నారు. ఎన్నికల సమయంలో కాం గ్రెస్‌పార్టీ చెప్పిన ఆరుగ్యారెంటీ పథకాల్లో కా ం గ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే రెండు పథకాలను అమలు చేసిందన్నారు. అదేవిధంగా కాం గ్రెస్ పార్టీ చెప్పిన విధంగా అన్ని పథకాలను అమలు చేస్తుందన్నారు. తెలంగాణలో గతంలోలాగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ఇందిరమ్మపాలన ఉంటుందన్నారు. ప్రజలు మెచ్చే విధంగా కాంగ్రెస్ పాలన ఉంటుందన్నారు. ఎన్నికల సమయంలో మంథని నియోజకవర్గం ప్రజలకు ఇచ్చిన హామీలను అన్నింటిని నెరవేరుస్తామన్నారు. రానున్న రోజుల్లో మంథని నియోజకవర్గమునకు మంచి రోజులు వస్తాయని ఆయన అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణరావు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి యాదవ్, మంథని మండల అధ్యక్షుడు అయిలి ప్రసాద్, డిసిసి అధికార ప్రతినిధి ఇనుముల సతీష్, జిల్లా కిసాన్‌సెల్ చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, ఎంపిపి కొండ శంకర్, కౌన్సిలర్లు పెంద్రు రమ సురేష్‌రెడ్డి, చొప్పకట్ల హన మంతరావు, సర్పంచ్‌లు జాగరి స్వప్న సదానందం, చెన్నవేన సదానందం, మాజీ సర్పంచ్‌లు రాం రాజశేఖర్, నూకల బానయ్య, సీమంతుల ఓదేలు, దొరగొర్ల శ్రీనివాస్, రాజయ్య, కాంగ్రెస్ నాయకులు పోలు శివ, మంథని సత్యం,లైశెట్టి రాజు, కూర కోటేష్, పేరవేన లింగయ్యయాదవ్, ఎరుకల ప్రవీణ్, మహిళా కాంగ్రెస్ నాయకులు అయేషా ఫాతిమా, ఒడ్నాల ప్రవళ్లిక, మార్కొండ నిహారిక, యెల్లంకి రాధిక, లైశెట్టి రజిత, కూర విజయ, శ్రీరంభట్ల సంతోషిణితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ పెన్షనర్స్ దినోత్సవ వేడుకలు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి




**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** ఆదివారం నేషనల్స్ పెన్షనర్స్ డే కార్యక్రమం రెవెన్యూ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో చాలా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ పమేల సత్పతి ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు పెండ్యాల కేశవరెడ్డి అధ్యక్షత వహించారు. పెన్షనర్స్ డే ఆవశ్యకత గురించి అధ్యక్షులు వారు వివరించారు. రాష్ట్ర అధ్యక్షుల ప్రభుత్వం నుండి వచ్చే సదుపాయాములు త్వరలోనే వస్తాయని హామీ ఇచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మీరు ఎంతో కష్టపడి వివిధ శాఖలలో దీర్ఘకాళిక సేవలు కొనసాగించి వివిధ వర్గాలకు సేవలందించినందుకు మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎలదాసరి లింగయ్య, ఉపాధ్యక్షులు ఆదిరెడ్డి, లక్ష్మీరాజం, నరసింహచారి, మోహన్ రెడ్డి, కృష్ణమూర్తి, సత్తయ్య, మక్సూద్, లక్ష్మి, జాయింట్ సెక్రటరీలు ఎల్లయ్య, పద్మారావు, రాజయ్య, కుమారస్వామి, సయ్యద్ ఇస్మాయిల్, సుధాకర్, అంజయ్య, నాగేంద్రమ్మ మొదలగు వారు, జిల్లా కోశాధికారి రాజారాం హాజరయ్యారు. ఈ కార్యక్రమం టీఎన్‌జిఓస్ జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి లక్ష్మణ్ రావు, హర్మిందర్ సింగ్, మాజీ టీఎన్‌జీఓస్ నాయకులు ఎం.ఎ హమీద్, సుద్దాల రాజయ్య, ఎస్‌టీటీ దేవేందర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంకు దాదాపు 500 మంది రిటైర్డ్ ఉద్యోగులు హాజరయ్యారు. ప్రతి డిపార్ట్మెంట్ నుండి ఇద్దరు చొప్పున 60 మందికి సన్మానం జరిగింది.

## భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్ల పంపిణీ



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** కరీంనగర్ దగ్గరలో గల పూరి గుడిసెలలో నివసిస్తున్న ఇటుక బట్టీలోని నిరుపేద కార్మికులకు చలికి తట్టుకోక ఇబ్బంది పడుతున్నారని భరోసా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. అధ్యక్షుడు అక్కినపల్లి నాగరాజు మాట్లాడుతూ.. చలి తీవ్రస్థాయిలో పెరిగినందుకు జీవనోపాధి కోసం ఒరిస్సా నుండి ఇక్కడికి వచ్చి చలికి తట్టుకోకుండా ఇబ్బంది పడుతున్న కార్మికులకు దుప్పట్లు ఎంతో ఉపయోగపడతాయని, రెక్క ఆడితే కానీ డొక్కాడని కార్మికులు కాబట్టిట కొనలేని పరిస్థితిలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన అల్లాడి విజయ రాజుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అకినపల్లి నాగరాజు, గంప అనిల్, సిరిపురం మనోజ్, మల్యాల వేణుగోపాల్, సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాణిజ్య శాఖలో అవినీతి మాయ

మొదటి పేజి తురువాయి..

కాగా జగిత్యాల జిల్లాలో వ్యాపారులతో పాటు, వాణిజ్య శాఖలో పనిచేస్తున్న కొందరు ఉద్యోగులు,ఆడిటర్లను మచ్చిక చేసుకోని నకిలీ ఇన్వాయిసులను వ్యాపారులకు ఇస్తూ డబ్బులు దండుకున్నారు.అంతే కాకుండా నకిలీ ఈ మెయిల్,పోన్ నెంబర్లు మార్పులు చేయడం,రద్దయిన సొసైటిల పేరుతో ఫేక్ బిల్లులు తయారు చేసి డబ్బులు దండుకున్నట్లు సమాచారం. జిల్లాకు చెందిన ఒక ఆడిటర్ తన అసిస్టెంట్ ఈ వ్యవహారం కొన్ని నెలల నుండి నిర్వహిస్తున్నారు.వ్యాపారులు నరుకులు ఎక్కువగా తేవడం అడిటర్‌లను మచ్చిక చేసుకోని తక్కువ నరుకు వచ్చినట్లు రాయడం, తక్కువగా వ్యాపారం చూపెట్టు కోవడం తదితర అనేక విషయాలలో ప్రతి ఒక్కరి హస్తం ఉన్నట్లు ఉన్నతాధికారులు అనుమానాలు వ్యక్తం చేసున్నారు.ఇంత పెద్ద మొత్తం వ్యవహారం ఏ ఒక్కరితోను కాదని ఇందులో అనేక మంది హస్తం ఉండవచ్చునని పలువురు ఆషాభావం వ్యక్తం చేస్తున్నారు.జగిత్యాల జిల్లాలో ముఖ్యంగా బట్టల షాపులు, ఐరన్, స్టీల్, మెడికల్, కిరాణం, హోటల్స్,సూపర్ మార్కెట్,ఫర్టిలైజర్ షాపులు, మెడికల్ ఏజెన్సీలు తదితర వ్యాపారాలు ఎక్కువ మొత్తంలో నడుస్తుంటాయి. అంతే కాకుండా 6 నెలల క్రితం ఇతర రాష్ట్రాలనుంచి దొంగ చాటుగా వ్యాన్‌లు, టాటా ఎసిలలో గోదుమ పిండి, చెక్కర, చిన్న పిల్లకు సంభందించిన తిను బండారాలు, కొన్ని ఎలాంటి పేర్లు లేని తిను బండారాలు ఎలాంటి బిల్లులు లేకుండా దొంగ చాటుగా జగిత్యాలకు తెచ్చి విక్రయించేవారు. ఈ తతంగాన్ని కొందరు లోకల్ వ్యాపారులు, కొన్ని కంపనీలకు సంభందించిన డీలర్లు పసిగట్టి జగిత్యాల నడిఒడ్డున టవర్ వద్ద వస్తువులతో ఉన్న వ్యాన్‌ను పట్టు కున్నారు. ఎలంటి వేబిల్లులు, జిఎస్‌టి సంభందించిన బిల్లులు, లేవు దీంతో వ్యాపారుల మద్య అక్రమంగా ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా దొంగచాటుగా వస్తువులు తెచ్చిన వ్యక్త మద్య తీవ్ర ఘర్షణ జరిగి ఒకరిపై ఒకరు చేయి వేసుకున్నారు. ఇట్టి విషయం పోలీసుకు తెలియడంతో ఇ వ్యాన్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా బిల్లులు లేక, జిఎస్‌టి కట్టక అక్రమంగా నరుకులు సరఫరా చేస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. అప్పటి నుండి కూడా వాణిజ్య పన్నుల శాఖ అధికారులు దృష్టి పెట్టక పోవడం గమనార్హం. వాణిజ్య పన్నుల శాఖ అధికారులు సక్రమంగా షాపులలో తనికీలు చేకయక పోవడం, నకిలీ వస్తువులను గుర్తించక పోవడం. ఇతర రాష్ట్రాల నుండి వస్తున్న వస్తువుల పై నిఘ పెట్టక పోవడం చూసి చూడనట్లు వ్యవహరించడం తోనే జిఎస్‌టిని ఓ పథకం ప్రకారం ఎగ వేస్తున్నారని అలువురు ఆరోపనలు వ్యక్తం చేస్తున్నారు.అంతే కాకుండా కొందరు జీరో వస్తువులు తెచ్చి విక్రయిస్తు ఉంటారు. కాగా వాణిజ్య శాఖ అధికారుల తనికీలు సక్రమంగా నిర్వహించకం పోవడం, ఎంత మాల్ వస్తుంది. ఎప్పుడు తనికీలు చేసిన దాకలాలు లేవని పలువురు అరోపిస్తున్నారు. అంతే కాకుండా ఇతర రాష్ట్రం నుండి తెచ్చిన వస్తువుల ను కొందరు వ్యాపారులు జిఎస్‌టి సొమ్ము ఎగ వేయడానికి తీవ్ర ప్రయాత్నాలు చేశారు. కాగా కొందరు అడిటర్‌లను చచ్చిక చేసుకోని డబ్బుల ఒప్పందాలు చేసుకోని ప్రభుత్వానికి కట్టే జిఎస్‌టి ట్యాక్స్ కట్టకుండా ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు. ఈ వ్యవహారాలలో వాణిజ్య పన్నుల శాఖ అధికారుల హస్తం ఉన్నట్లు వారి సహయ సహకారాలు లేనిది ఇంత పెద్ద మోత్తంలో అవక తవకలు ఎలా జరుగుతాయని పలువురు అరోపిస్తున్నారు. కాగా జగిత్యాల జిల్లా కేంద్రంలో వాణిజ్య పన్నుల శాఖ కార్యలయంలో గురువారం జరిగిన తనిఖీలలో 280 నుండి 300 కోట్ల జిఎస్‌టి ట్యాక్స్ ప్రభుత్వ ఆధాయనికి గండి కొట్టినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించినారు. ఈ వ్యవహారం అడిటర్ తన వద్ద పని చేసే అసిస్టెంట్ చేసిన పనేనని అధికారులు గుర్తించారు. విజిలెన్స్ అధికారులు అడిటర్‌ను తన అసిస్టెంట్‌ను,వాణిజ్య పన్నుల ఉన్నత అధికారి ముగ్గరిని హైద్రాబాద్‌కు వారితో తీసుకెళ్లి విచారిస్తున్నారు.ఇందులో ఇంక ఏమైన పెద్దవారు ఎవరైనా ఉన్నారనే కోనంటో విచారిస్తున్నట్లు సమాచారం.ఇంక పూర్తి విషయాలు తెలిసేది ఉన్నది. ఇప్పటికైన ఉన్నత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోని ఇతర రాష్ట్రాలనుండి వచ్చే వస్తువులను,సామాగ్రి వాటి బిల్లులు,నకిలీవా, ఒరిజనల్ అవునా కాదా అని గుర్తించాలి.జిఎస్‌టి ఎగవేత వారిని గుర్తించాలి,వాహానాలు,షాపులను తనిఖీలు చేయాలి నకిలీ వ్యాపారాలు చేసే వారిని, జిఎస్‌టి చెల్లించని వారిని, నకిలీ బిల్లులు,నకిలీ ఇన్‌వాయిస్‌లను తయారు చేసి మోసాలు చేసే ఆడిటర్‌లను,వారి అసిస్టెంట్‌లను ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నా ప్రతి ఒక్కరిని గుర్తించి ప్రభుత్వ నిబందనల ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



## కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ మోస్ట్ వాంటెడ్ లిస్టులో జగిత్యాల యువకుడు

మొదటి పేజి తురువాయి..



హోటల్‌లో పనిచేసిన సలీం తర్వాత ఓ ఫర్నిచర్ దుకాణం పెట్టిన కొద్ది రోజులకు అజ్ఞాతం లోకి వెళ్లిపోయాడు. ఇతన్ని ఎన్ఐఎ మోస్ట్ వాంటెడ్ గా ప్రకటించడంతో జగిత్యాల జిల్లా ప్రజలు ఆందోళన కు గురయ్యారు.

# పాత పెన్షన్ పునరుద్ధరణ ప్రకటన హర్షణీయం

## ఘనంగా జాతీయ పెన్షనర్ల దినోత్సవం పలువురు పెన్షనర్లకు సన్మానాలు

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :



తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని నేతాజీ కళాశాల సమావేశ మందిరంలో 42వ జాతీయ పెన్షనర్ల దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి, పెన్షనర్ల పితామహుడు నకారా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 56 మంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, అధికార విశిష్ట పెన్షనర్లను విశిష్ట పెన్షనర్ అవార్డులతో ఘనంగా సన్మానించారు. లైఫ్ సర్టిఫికేట్ టీయాప్ ఫోలియోలో ఆండ్రాయిడ్ ఫోన్‌లో నమోదు గురించి హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ ఉద్యోగుల జెఎసి అనుబంధ పెన్షనర్ల అసోసియేషన్ రాష్ట్రంలో ఒక్కటేనన్నారు. రాష్ట్రకార్యదర్శి జిల్లా పెన్షనర్ల అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ పెన్షనర్ల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తున్నామన్నారు. అన్ని కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్య సేవలు కల్పించాలని కమ్యూటేషన్ పెన్షన్ కాలపరిమితి 12 ఏళ్లకు తగ్గించాలని, ప్రతినెల మొదటి తేదినే పెన్షన్ డబ్బులు అందించాలని పెన్షనర్స్‌కు పిఆర్సీ ఫిట్మెంట్ గత ప్రభుత్వం ఇచ్చిన మాదిరిగా ఇప్పించాలని, వైద్య ఖర్చులు, పెన్షనర్లకు సంబంధించిన అన్ని బిల్లులను సత్వరం విడుదల అయేట్లు చర్యలు తీసుకోవాలని, వాయిదాల లేకుండా పిఆర్సీ, డిఎ బకాయిలు ఒకే మొత్తంగా చెల్లింపులు చేయాలని, పెన్షనర్స్ సమస్యల సత్వరం పరిష్కారానికి పెన్షనర్స్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని నూతన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తమ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం సమర్పించగా సానుకూలంగా స్పందించాలన్నారు. ఆదాయపన్ను మినహాయించాలని ఉద్యమిస్తున్న కేంద్రం పట్టించుకోకపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, సహధ్యాక్షుడు పిసి హన్మంత్‌రెడ్డి, రఘుపతి, ఉపాధ్యాక్షులు వి. ప్రకాష్‌రావు, ఎండి యాకూబ్, పి. అశోక్‌రావు, మహిళా కార్యదర్శి బి. కరుణ, ఆర్గనైజింగ్ కార్యదర్శులు సత్యనారాయణ, బి. రాజేశ్వర్, దేవేందర్, మురళీధర్, నారాయణ, హన్మండ్లు, గంగాధర్, జిల్లా, డివిజన్, మండలాల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మంత్రికి స్వాగతం పలికిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఐటి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మొదటిసారిగా పెద్దపల్లి జిల్లాకు వచ్చిన రాష్ట్ర ఐటి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు పెద్దకల్వల వద్ద రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రామగుండం కాంగ్రెస్ నాయకులతోకలిసి గజమాల వేసి సన్మానించి, స్వాగతం పలికారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.

మంథని మండల కేంద్రానికి చెందిన బయ్యపు శ్రీకాంత్ తండ్రి బయ్యపు



శంకరయ్య సంవత్సరీకం కార్యక్రమంలో కాంగ్రెస్ ముత్తారం మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబాన్ని పరామర్శించి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయనతోపాటు మంథని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్ తదితరులున్నారు.

## ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

రుద్రంగి ప్రభాతవార్త :



ప్రమాదంలో గాయపడిన రుద్రంగి మండల కేంద్రానికి చెందిన మోతె గంగాధర్ అనే వ్యక్తి ఆదివారం ఉదయం చికిత్స పొందుతూ మృతి చెందారు. కుటుంబ కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 1వ తేదిన కోరుట్ల నుండి రుద్రంగి వస్తుండగా కథలాపూర్ మండలం సిరికొండ గ్రామశివారులో రోడు ప్రమాదంలో గాయపడగా కరీంనగర్‌లోని ఆసుపత్రిలో చికిత్స తీసుకొని డిశార్జ్ అయ్యారు. ఇంటివద్దనే ఉంటూ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు గంగాధర్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## ప్రమాదవశాత్తు రైలు కిందపడి వ్యక్తి మృతి

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట రైల్వే స్టేషన్ లో ఆదివారం ప్రమాదవశాత్తు రైలు కిందపడి వ్యక్తి మృతి చెందాడు. రామగుండం రైల్వే హెడ్ కానిస్టేబుల్ జి. తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం కరీంనగర్ జిల్లా ఇల్లందకుట మండలం పాతర్లపల్లి గ్రామానికి చెందిన రాం సమ్మయ్య (53) కూలీ పనిచేస్తాడని తెలిపారు. మందమర్రిలో ఉన్న తమ కూతురు దగ్గరికి వెళ్ళడానికి జమ్మికుంట రైల్వే స్టేషన్ లో ఇంటర్ సిటీ ట్రైన్ ఎక్కడానికి డౌన్ లూప్ లైన్‌లో ఆగి ఉన్న పిఎస్ఎస్‌హెచ్ గూడ్స్ ట్రైన్ కింది నుండి దూరి ప్లాట్ ఫామ్ నెంబర్ 3 ఎక్కడానికి ప్రయత్నించగా అదుపు తప్పి ట్రైన్ కింద పడగా దెబ్బలు తగలగా 108 అంబులెన్స్ సిబ్బంది వచ్చి పరీక్షించి చనిపోయినట్లు నిర్ధారించారు. మృతునికి భార్య రాధ ఇద్దరు కూతుర్లు ఉన్నారు. ఈ కేసును రామగుండం రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ జి. తిరుపతి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అయ్యప్ప స్వామికి ఘనంగా పూజలు

నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త

స్థానిక పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో 23వ మండల పూజా మహోత్సవాలు ఆలయ చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్‌ల ఆధ్వర్యంలో ఘనంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

# నేరాలు-దారుణాలు

## అక్రమంగా మొరం తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మండలంలోని చెర్లకొండాపూర్ గ్రామ శివారులో ఒక గుట్ట నుండి మెట్‌పల్లి పట్టణానికి గృహ నిర్మాణ నిమిత్తం అక్రమంగా తరలిస్తున్నటువంటి 3 మొరం ట్రాక్టర్లను ఎస్సై ఉమా సాగర్ ఆధ్వర్యంలో ఆదివారం సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తదుపరి చర్యల నిమిత్తం సంబంధితాధికారులకు దరఖాస్తు చేసినట్లు తెలిపారు.

## వాహనాల తనిఖీల్లో పట్టుబడ్డ ఇద్దరు దొంగలు

-25గ్రా.బంగారం, 80వేల నగదు స్వాధీనం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని వట్టివాగు వద్ద మెట్‌పల్లి సిఐ, ఎస్సైల ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది ఆదివారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఇట్టి తనిఖీల్లో ఇద్దరు యువకులు అనుమానస్పదంగా కనిపించగా వారిని సోదా చేయగా వారి వద్ద నుండి 25గ్రాల కరిగించిన బంగారం కనిపించగా వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా గత వారం పట్టణంలోని కళానగర్‌లో రాత్రి 9.30సమయంలో ద్విచక్ర వాహనంపై ఇద్దరు యువకులు వచ్చి వృద్ధురాలు మెడలో నుండి తెంచుకుని పోయిన పుస్తెల తాడు, జగిత్యాల పట్టణంలో చేసిన ఒక దొంగతనం చేశామని ఈ రెండు దొంగతనాలలో దొంగలించిన బంగారం కరిగించి ఈ రోజు హైదరాబాద్‌కు వెళ్ళి అట్టి బంగారాన్ని అమ్ముకుందామని వెళ్తున్న తరుణంలో పట్టుబడినట్లు తెలిపారు. కాగా పోలీస్ వారు వారి వద్ద నుండి 25గ్రాముల బంగారం, సుమారు రూ.80వేల నగదు, దొంగతనానికి ఉపయోగించిన ద్విచక్ర వాహనం స్వాధీనపరుచుకుని అట్టి ఇద్దరు వ్యక్తులను కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు పంపించనున్నట్లు తెలిపారు.

## క్రికెట్ బ్యాట్స్ అందించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘము మండల అధ్యక్షులు జెట్టి సతీష్

జూలపల్లి, ప్రభాతవార్త :



క్రికెట్ బ్యాట్స్ పంపిణీ, ఈ మేరకు ఆదివారం రోజున జూలపల్లి మండలంలోని వడుకాపూర్ గ్రామంలో స్కూలు విద్యార్థులు తాము ఆడుకోవడానికి క్రికెట్ బ్యాట్స్ కావాలని కోరగా జూలపల్లి మండల జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు జెట్టి సతీష్ వారికి క్రికెట్ బ్యాట్స్ అందజేయడం జరిగింది. ముదిరాజ్ సంఘం విలేజ్ డైరెక్టర్ జెట్టి రాజయ్య, బొల్లపల్లి అంతయ్య, జెట్టి నరసింగం, కలవేన మల్లయ్య, రితిక్, చరణ్, సిద్ధార్థ, విష్ణు, మనోజ్, హర్షిత్, తదితరులు పాల్గొన్నారు.

# పోరాడే సంఘాన్ని గెలిపించాలి

**- సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు**

గోదావరిఖని, ప్రభాతవార్త.

ఈనెల 27న జరిగే సింగరేణి యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో నిరంతరం కార్మికుల సమస్యలపై సమర శీల పోరాటాలు నిర్వహిస్తున్న సిఐటియు అనుబంధ సంఘం సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్‌ను గెలిపించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు కోరారు. సిఐటియు జిల్లా కమిటీ సమావేశం గోదావరిఖనిలోని సిఐటియు కార్యాలయంలో ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి సంస్థ పరిరక్షణ కోసం, కార్మికుల హక్కుల, సౌకర్యాల రక్షణ కోసం సిఐటియు నిరంతరం పోరాడు తుందని అన ఆనరు. సింగరేణిలో పని ప్రదేశాల్లో కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించిందని అన్నారు. సింగరేణి పరిరక్షణ కోసం ఏ విధమైన కృషి చేయకుండా అవినీతి, అక్రమాలతో పైరవీలు చేసుకొని, యాజమాన్యానికి, ప్రభుత్వానికి ఊడిగం చేశాయని, ఈ సారి జరిగే ఎన్నికల్లో సిఐటియు గెలిస్తే సింగరేణి కార్మికులు గెలిచినట్లుగా యాజమాన్యం, ప్రభుత్వం ఓడినట్లుగా భావించాలని, అందుకే నీతిగా, నిజాయితీగా నిరంతరం కార్మిక వర్గ పక్షపాతిగా పోరాడుతున్న సిఐటియు సంఘం ఉదయించే సూర్యుని గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వేల్పుల కుమారస్వామి, బిక్షపతి, జి.జ్యోతి, తాండ్ర అంజయ్య, ఎన్.శంకర్, వి.నాగమణి, జి.లక్ష్మారెడ్డి, ఎన్.నర్సయ్య, ఎస్.వెంకటస్వామి, ఉపేందర్, భూమయ్య, టి.మల్లేష్, రాజమల్లు, సులోచన, రజిత, రాజేశ్వర్, మహేందర్ తదితరులున్నారు.



# కోరుట్ల వార్త

## 20వేల లీటర్ల నీటి తొట్టి నిర్మాణానికి భూమిపూజ

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీఅయ్యప్పస్వామి దేవాలయంలో భక్తుల సౌకర్యార్థం, ఆలయ నిర్వాహణకు నీటి సౌకర్యానికి కావాల్సిన 20వేల లీటర్ల నీటి తొట్టి నిర్మాణానికి ఆలయ శాశ్వత గౌరవాధ్యక్షుడు చిదురాల నారాయణ ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. ఆలయ అడ్‌హక్ కమిటీ పర్యవేక్షణ, కమిటీ సభ్యుల సమక్షంలో భూమిపూజ చేపట్టిన వారు మాట్లాడుతూ ఆలయంలో నీటికి కొంత ఇబ్బంది ఉన్నందున నీటి అవసరాలను తీర్చేందుకు సుమారు 20వేల లీటర్ల వరకు నీటి తొట్టి ఏర్పాటు చేసి అవసరాలు తీర్చానున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గంధం గంగాధర్, గురుస్వాములు, స్వాములు పాల్గొన్నారు.

## ఘనంగా పెన్షనర్స్ డే వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో పెన్షనర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిగా పాల్గొన్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయిస్తామని హామి ఇస్తున్నానన్నారు. పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. అనంతరం ఎమ్మెల్యే సంజయ్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు రుద్ర మాణిక్యం, ట్రేటా అధ్యక్ష, కార్యదర్శులు మేడి కిషన్, గంద్ర కాంతారావు, ఆంజనేయులు, రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో శారీరక దారుఢ్యం

కోరుట్ల, ప్రభాతవార్త





క్రీడలతో క్రీడాకరులకు శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ అలవడుతాయని మెట్‌పల్లి డీఎస్పీ రవీంద్రరెడ్డి అన్నారు. పట్టణంలో కేరళ హైస్కూల్ ఆద్వర్యంలో నిర్వహించిన అండర్ 16, 18, 20సంవత్సరాల బాల, బాలికల చాంఫియన్ షిప్‌ను డీఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎంఏ.బారీ, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ నిర్వాహకుడు ముత్యంరెడ్డిలు మాట్లాడుతూ ఈ క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులు కామారెడ్డిలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనున్నారన్నారు. అనంతరం పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు ఎస్సై కిరణ్‌కుమార్ సర్టిపికేట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు అంజయ్య, కోశాధికారి కొమురయ్య, శారీరక ఉపన్యాసకులు గంగాధర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, రవి, రాజు, శంకర్, వేణు, ఎఫ్‌టీడీ ఆర్గనైజర్స్ కోట ప్రవీణ్, సూర్య, రాబానీ, వంశీ, రవీందర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రూ. 10వేలు చెల్లించాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు రూ. 10వేల వేతనం చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్‌కు మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం వేతనం చెల్లించాలని, గతంలో పరిపాలించిన కేంద్ర, రాష్ట్ర బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలతో ఎన్నోసార్లు ఈ కార్మికుల సమస్యలు వారి దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెస్ చార్జీల బిల్లులు రూ. 25పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతూన్నమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునుగోటి హన్మంతు కొంక భాగ్య, పద్మ, లక్ష్మీరాజం, అంకుష్, జగన్, రాజు, గంగు, నర్సు, గంగు, లత, రాధ, రాజం, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్స్ యూనియన్ సభ్యుల నిరసన

కథలాపూర్, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణ పథకం ప్రవేశపెట్టడంతో ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ తా ండ్రియాల ఎక్స్ రోడ్ వద్ద మండలంలోని తాండ్రియాల, గంబీర్‌పూర్, రాజలింగంపేట్, మోత్కురావుపేట్, గోవిందారాం గ్రామాలకు చెందిన ఆటో డ్రైవర్లు, యూనియన్ సభ్యులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో తమ జీవనోపాధిని కోల్పోతున్నామన్నారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్లపై చొరువ చూపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సుమారు 60మంది డ్రైవర్లు పాల్గొన్నారు.

## మహా అయ్యప్ప జాతరకు రావాలని ఎంపీ అరవింద్‌కు ఆహ్వానం

కోరుట్ల, ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీఅయ్యప్ప, జ్ఞానసరస్వతీ మాతాలయంలో డిసెంబర్ 27న జరుగబోయే మహా అయ్యప్ప జాతరకు రావాలని కోరుతూ ఆలయ కమిటీ పక్షాన నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్‌కు ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షుడు చిద్రాల నారాణ, గురుస్వాములు రాంబోల్ సత్యపాల్, బట్టు హరికృష్ణ, రాచమడుగు శ్రీనివాస్, తులసి కృష్ణ, గిన్నెల శ్రీకాంత్, నిమ్మల నవీన్, అయ్యప్పస్వాములు పాల్గొన్నారు.



# జ్యోతి మ్యాథమెటిక్స్ ఒలింపియాడ్-2023కి అపూర్వ స్పందన

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా (డిసెంబర్ 22) జాతీయ గణిత శాస్త్ర దినోత్సవంని పురస్కరించుకొని విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా జ్యోతి మ్యాథమెటిక్స్ టిక్స్ ఒలింపియాడ్- 2023 పేరిట టాలెంట్ టెస్ట్‌ని నిర్వహించారు. 4వ తంగతి నుండి 9వ తరగతి వరకు నిర్వహించిన ఈ పరీక్షకి జగిత్యాల జిల్లాలోని వివిధ ప్రైవేట్,ప్రభుత్వ పాఠశాలలకి చెందిన 1951 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావడం జరిగింది. ఈ పరీక్షకి సంబంధించిన ఫలితాలను జాతీయ గణిత శాస్త్ర దినోత్సవం డిసెంబర్ 22 రోజున ఉదయం 10 గంటలకు విడుదల చేస్తామని అందులో ప్రతి తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంపిక చేసి రూ. 25 వేలు వరకు నగదు బహుమతులు, మొదటి 50 మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరుగుతుందని పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరి చరణ్‌రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మౌనికరావు, మౌనికరావు, అజిత, రజిత, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



1991-92 సంవత్సరంలో సింగరేణి పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం సింగరేణి సెక్టార్ 3 పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాలలో రెండు సెక్షన్లుగా ఉన్న విద్యార్థులు అందరూ కలిసి ఒక తాటిపైకి వచ్చి తమకు విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికలను అందజేశారు. చదువుకునే రోజుల్లో వారి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. 10వ తరగతి పూర్తయిన తరువాత ఎవరెవరు ఎక్కడ చదివారు, ఏ స్థాయిలో స్థిరపడ్డారనే విషయాలపై చర్చించుకున్నారు. 1992వ సంవత్సరం బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు అందరూ మంచి ఉన్నత స్థాయిలో స్థిరపడటం చాలా సంతోషంగా ఉందని ఉపాధ్యాయులు ప్రశంసించారు. విద్యార్థులందరినీ ఒకతాటిపైకి తీసుకు రావడంలో కృషి చేసిన కనుక స్వామి, కృష్ణ కిషోర్, వినోద్ రెడ్డిలను పూర్వ విద్యార్థులు అభినందించారు. 1992వ బ్యాచ్‌కు చెందిన 60 మంది విద్యార్థులు ఈ సమ్మేళనంలో పాల్గొన్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈ సమ్మేళనంలో ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి, సుగుణ కుమారి, ప్రసన్న కుమారి, సంతోష్ కుమార్, రాజేశం, సిహెచ్.రాజేశ్వర్ రావు, కనకయ్యలతోపాటు పూర్వ విద్యార్థులు రమణ, శశిధర్, సతీష్, లక్ష్మినారాయణ, సిఎం చంద్రమౌళి, రాకేష్, అవోక్, రాజబాబు, కల్యాణ్, పరుశ రాములు, గంగాధర్, యూసుఫ్, ప్రభాకర్ దేవి, వరప్రసాద్, ధనరాజ్, జల్లి శంకర్, గణేష్, వెంకటేశ్వర్లు, కళ, రమ, సుశీల, అన్నపూర్ణ, మల్లీశ్వరీ, పద్మలత, శ్రీలత, ఫణికుమారి, సుజాత, మనమ్మ, శోభారాణి, సంగీత లక్ష్మి తదితరులున్నారు.

## ఆడెపు శోభ దశదిన కర్మకు హాజరైన ఎమ్మెల్సీ కవిత

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా కోరుట్ల వాస్తవ్యులు ఆడెపు అశోక్ సతిమణీ ఆడెపు శోభ దశదిన కర్మ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత హాజరై వారిచిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కవిత వెంట బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొల్ల శివశంకర్,హైదరాబాద్ పద్మశాలి సంఘం యూత్ అధ్యక్షుడు గుర్రం శ్రావణ,నాయకుడు జిల్లా నరేంధర్,తదితరులు ఉన్నారు.ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో ఇటీవల ఆడెపు శోభ మరణించారు.



## మోతె ఏకలవ్య ఎరుకల సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :





జగిత్యాల మండలం మోతె గ్రామ ఏకలవ్య ఎరుకల సంఘ బాధ్యులను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశంలో నూతన అధ్యక్షులుగా దాసరి పోచయ్య (ఎల్ఐసి), ఉపాధ్యాక్షులుగా తెనుగు రాములు,ప్రధాన కార్యదర్శిగా మొగిలి గంగాధర్,సహాయ కార్యదర్శిగా దాసరి కిషన్,గౌరవ అధ్యక్షులుగా శ్రీరామ్,భగవంతం,కోశాధికారిగా ఎడి లక్ష్మికాంతం,సహాయ కోశాధికారిగా డి.మీనయ్య,కార్యనిర్వాహక సభ్యులుగా కండ్లీ పోచయ్య,సుంతాన్ పోచయ్య,శ్రీరామ్ రాజయ్య,తెనుగు చిన్న ఎల్లయ్య,(పోస్టు) పాలకుర్తి నారాయణ,కండ్లి శ్రీనివాస్‌లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను పలువురు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## చెస్ టోర్నమెంట్ జోనల్ స్థాయిలో గెలుపొందిన కార్తీక్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీకి చెందిన 8వ తరగతి ఎమ్.కార్తీక్ డిసెంబర్ 17 ఆదివారం కరీంనగర్‌లోని జీనియస్ చేస్ 17 అకాడమీలో జరిగిన అండర్ 14 ఎస్‌జిఎఫ్ జోనల్ స్థాయి చేస్ టోర్నమెంట్‌లో గెలుపొంది డిసెంబర్ 18న మంచిర్యాలలో జరిగే 67వ రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ చేస్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బియ్యాల హరిచరణ్‌రావు,విద్యార్థి కార్తీక్‌ని అభినందించి రాష్ట్రస్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## మానస మ్యాథ్స్ టాలెంట్ ఎగ్జామ్‌కు విశేష స్పందన

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని మానస స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో ఆదివారం రోజున శ్రీనివాస్ రామానుజన్ జన్మదినం (డిసెంబర్ 22)ను పురస్కరించుకొని విద్యార్థుల్లో గణితంలో దాగివున్న ప్రతిభను వెలికితీసేందుకు ప్రతి సంవత్సరం ఎమ్ఎమ్‌టిఎచ్ (మానస మాథ్స్ టాలెంట్ హంట్) ఎగ్జామ్ 2023 పేరుతో పరీక్ష నిర్వహించడం జరుగుతుంది.అలాగే ఈ సంవత్సరం కూడా నిర్వహించిన ఈ పరీక్షకు అపూర్వ స్పందనతో జగిత్యాల జిల్లాలోని నలుమూలల గల వివిధ పాఠశాలల నుండి 4 నుండి 9 వ తరగతి 2212 విద్యార్థులు పరీక్షకు హాజరవ్వడం జరిగిందని పాఠశాల ప్రిన్సిపల్ రజితరావు తెలియజేశారు.ఈ పరీక్షకు సంబంధించిన ఫలితాలను డిసెంబర్ 22న మధ్యాహ్నం 1.30 గంటలకు విడుదల చేస్తామని అందులో ప్రతి తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎంపిక చేసి రూ. 25 వేలు వరకు నగదు బహుమతులను మొదటి 50 మంది విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరుతోందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీధర్‌రావు,హరిచరణ్‌రావు, మౌనికరావులు,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన జగిత్యాల ఆల్ఫోర్స్ కళాశాల విద్యార్థిని మదీహా నసీర్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



జగిత్యాల ఆల్ఫోర్స్ జూనియర్ కళాశాలకు చెందిన రెండవ సంవత్సరం విద్యార్థిని మదీహ నసీర్ హైదరాబాద్‌లోని సరూర్ నగర్ స్టేడియంలో 16వ తేదినా జరిగిన 67 ఎస్‌జిఎఫ్ తెలంగాణ స్టేట్ లెవెల్ టైక్వాండో ఛాంపియన్షిప్ అండర్ 19 పోటీల్లో బంగారు పథకం సాధించి జనవరి మొదటి వారంలో మధ్యప్రదేశ్ భూపాల్‌లో జరగబోయే జాతీయస్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్రం తరపున ప్రాతినిధ్యంకు ఎంపికైంది.ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేంధర్ రెడ్డి,విద్యార్థినికి అభినందించారు.

## మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ కార్యవర్గం ఎన్నిక

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో గల శ్రీ మోహినికుంట మల్లికార్జున స్వామి ఆలయ కమిటీ కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. ఆలయ కమిటీ అధ్యక్షులుగా నక్క గంగాధర్, గౌరవ అధ్యక్షులుగా సర్పంచ్ రాపల్లి గంగాధర్, ఉప సర్పంచ్ శ్రీనివాస రెడ్డిలు, ఉపాధ్యక్షులుగా ఇల్లంతకుంట దేవేందర్, గణేష్, ప్రధాన సలహాదారులుగా చింతకుంట గంగాధర్, పెరుక రాజు, ప్రధాన కార్యదర్శి ఎర్రం శ్రీమన్నారాయణ, ఎల్లారెడ్డి ప్రచార కార్యదర్శులుగా సంపునూరి దశరథం, దేవయ్య, సలహదారులుగా బండి గంగరాజు, ముత్యాల నరేష్, కోశాధికారిగా మెరుగు మల్లేవంలు ఎన్నికయ్యారు. ఈ కమిటీ సంవత్సర కాలం పని చేస్తుందని తెలిపారు.

# కోరుట్ల నియోజకవర్గ ప్రజల తీర్పును గౌరవిస్తున్నాం

**-కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి**


మల్లాపూర్ - ప్రభాతవార్త :



కోరుట్ల నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నాం మాకు ఓటు వేసిన ప్రజలందరికి ధన్యవాదాలు తెలిపి...మేము ప్రజలందరికి అందుబాటులో ఉండి కాంగ్రెస్ పార్టీ పథకాలను కోరుట్ల నియోజకవర్గ ప్రజలందరికి చేరే విధంగా సహకరిస్తామని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. ఆదివారం మల్లాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి గెలుపోటములు సహజమని మరింత ప్రజల నిర్ణయాలతో ప్రజలకు సేవాలందిస్తామని ఈ ఓటమి మాలో పెద్ద బాధ్యతను ముందుంచింది అని తెలిపారు. ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం కష్టపడి పనిచేసిన కోరుట్ల నియోజకవర్గం ప్రజలు, నాయకులు, కార్యకర్తలు ఎవరూ అధైర్యపడవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎలాల జలపతిరెడ్డి, నాయకులు జువ్వాడి కృష్ణారావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మహ్మద్ రఫీ, మామిడి లక్ష్మారెడ్డి, ఎంపిటిసి గడ్డం శ్రీనివాస్‌రెడ్డి, నారాయణరెడ్డి, కార్యకర్తలు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ డిప్యూటి తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలి

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ డిప్యూటి తహసీల్దార్‌ను సస్పెండ్ చేయాలని మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బోయిని హన్మండ్లు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మల్లాపూర్ మండల సర్వసభ్య సమావేశంలో జరిగిన సంఘటను సుప్రీంకోర్టు న్యాయవాది, రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు కొమొరెడ్డి కరంచంద్ దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ చేపట్టిన గుడ్ మార్నింగ్ ప్రోగ్రామ్‌ను మల్లాపూర్ డిప్యూటి తహసీల్దార్ ప్రమోట్ చేయడం విషయంలో డిప్యూటి తహసీల్దార్ పదే పదే మాట్లాడటం సరికాదని డిప్యూటీ తహసీల్దార్‌ను కాంగ్రెస్ ఎంపిటిసి గడ్డం శ్రీనివాస్‌రెడ్డి అడగడంపై బిఆర్ఎస్ సర్పంచ్‌లు, ఎంపిటిసిలపై దూసుకు వచ్చి అతిగా మాట్లాడటం ఎంతవరకు సబబు అని అడిగారు. ఎంపిటిసి గడ్డం శ్రీనివాస్‌రెడ్డికి మండల వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలు అండగా ఉంటామని డిప్యూటి తహసీల్దార్ ఎంపిటిసిని బెదిరించడం, పరువు నష్టం దావ వేస్తానని బెదిరించడం ఏంటని...ప్రశ్నించ వద్ద అని ఏది మాట్లాడితే అది వినలా సర్వసభ్య సమావేశం అంటే ప్రజా సమస్యలపై చర్చించాలి కానీ ఇలా రాష్ట్ర ప్రభుత్వంలో లేని ప్రోగ్రామ్‌ను ప్రమోట్ చేయడం ఎంతవరకు సబబు అని కాంగ్రెస్ ఎంపిటిసిని ఏమి అన్న కాంగ్రెస్ పార్టీ నాయకులను అన్నట్టేనని భావించి డిప్యూటి తహసీల్దార్ ఇలానే బెదిరింపులకు గురి చేస్తే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తగు చర్యలు తీసుకునే అంతవరకు కాంగ్రెస్ కార్యకర్తలు విడిచిపెట్టరని తెలిపారు. బిఆర్ఎస్ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు కాస్త ఓపిక పడితే మీ బెదిరింపులకు ప్రజలు త్వరలోనే బుద్ది చెబుతారాని జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో సర్పంచ్, ఎంపిటిసిలుగా కాంగ్రెస్ అభ్యర్థులే మండల వ్యాప్తంగా విజయం సాధించి తీరుతారాని తెలిపారు.

# టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడికి స్వాగతం తెలిపిన జగిత్యాల టిఎన్జీవోలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



టిఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ జగిత్యాల జిల్లాకు విచ్చేసిన సందర్భంగా టీఎన్జీవో జగిత్యాల జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్,జిల్లా కార్యదర్శి నాగేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులు వారికి స్వాగతం తెలిపి ఘనంగా సన్మానిం చారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రం లో ఏర్పడిన నూతన ప్రభుత్వా నికి స్వాగతం తెలుపుతూ, ఉద్యోగులకు సంబందించిన ప్రధాన సమస్య అయిన సిపిఎస్ డిఎలు మంజూరు,పిఆర్సీ అమలు, పెండింగ్ బిల్లుల మంజూరు వంటి అంశాలతో ప్రభుత్వంతో మాట్లాడి వీలైనంత తొందరగా సమస్యలన్నీ పరిష్కారం అయ్యే టట్లు చూస్తామని,ఈ విషయంలో టిఎన్జీవో సంఘం ఉద్యోగులకు ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా త్వరలోనే టిఎన్జీవో రాష్ట్రనాయకత్వంతో సమావేశం ఏర్పాటు చేసే ఉద్యోగులు సమస్యలన్నీ పరిష్కరించే విధంగా చూస్తానని హామీ ఇచ్చారని రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రెస్సా జిల్లా అధ్యక్షుడు ఎండి వకీల్,టిఎన్జీవో నాయకులు సాహెద్‌బాబు, రాజేశం, సుగుణాకర్, మధుకర్, మెహమూద్, శ్రీనివాస్‌స్వామి, సురేందర్ నాయక్,సోహెల్, పూర్ణచందర్,రాజ్‌కుమార్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఈకేవైసీ ఆధార్ కార్డుతో అనుసంధానం

జూలపల్లి,ప్రభాతవార్త :

జూలపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున ఎస్సీ కాలనీలో శేషరత్నం గ్యాస్ ఏజెన్సీ వారు ఈకేవైసీ ఆధార్ కార్డుతో అనుసంధానం చేసి ప్రజలకు నేరుగా అవగాహన కల్పించి ఇవ్వడం జరిగింది. శేషరత్నం గ్యాస్ ఏజెన్సీ ప్రొప్రైటర్ భవానికి శాలవాతో సన్మానించారు. ఈ సందర్భంగా మానుమండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు అనుసంధానమైన సేవలు అందించాలని కోరుతూ ఇట్లాంటి కార్యక్రమాలు మీరు ఇంకా ఎన్నో చేయాలని కోరుతూ భవాని కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ కాలనీ కులపెద్ద మనుషులు నెరువట్ల తేజు రాజు,బెజ్జంకి సంతోష్,మోదుంపల్లి బుచ్చయ్య,బెజ్జంకి రవి,నెరువట్ల దుర్గయ్య,పలువురు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## రాజు కుటుంబానికి రూ.5వేల ఆర్థిక సాయం అందజేత

మల్లాపూర్ - ప్రభాతవార్త :

సౌదీ అరేబియాలో ఇటీవల అనారోగ్యం పాలైన పక్షవాతం ఇబ్బంది పడుతున్న గొట్టిపడత రాజు విషయం తెలుసుకున్న మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ వ్యాపారి ముద్దం శ్రీనివాస్‌గౌడ్ రూ. 5వేలను బాధిత రాజు కుటుంబానికి ఆదివారం అందజేశారు. పక్షవాతంతో బాధపడుతూ స్వదేశానికి వచ్చిన రాజు త్వరగా కొలుకోవాలని దేవుడిని ప్రార్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సెక్రటరి రుద్ర రాంప్రసాద్, బండి లింగస్వామిగౌడ్, గొట్టిపడిత సత్యనారాయణగౌడ్, భూమయ్యగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ పద్మశాలి సంఘ భవనం ప్రారంభం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



మెట్‌పల్లిలో ఆత్మకూర్-మెట్‌పల్లి పద్మశాలి సుధారక సంక్షేమ సంఘ భవనంను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, ఎంపి అర్వింద్ ధర్మపురిలు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు నడికట్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి మ్యాన లింబాద్రి, కోశాధికారి మ్యాన ప్రసాద్, గౌరవాధ్యక్షుడు బండి గంగాధర్, సంఘ సభ్యులు బండి సుధాకర్, మ్యాన శ్రీనివాస్, గుంటుక రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ జడ్పిటిసిని పరామర్శించిన ఎంపి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి మాజీ జడ్పిటిసి ఆకుల లింగారెడ్డి కాలు గాయంతో బాధపడుతున్న తరుణంలో విషయం తెలుసుకున్న ఎంపి అర్వింద్ ధర్మపురి ఆదివారం లింగారెడ్డి ఇంటికి వెళ్ళి పరామర్శించి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు వివాహ కార్యక్రమాలకు హాజరై నూతన వధూవరూలను ఆశీర్వదించారు. ఆయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షుడు మొరపు సత్యనారాయణ, పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, నరేంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొండా సురేఖను కలిసిన నాడెం శాంతికుమార్

నర్సంపేట, డిసెంబర్ 17, ప్రభాతవార్త

తెలంగాణ అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖల మంత్రిగా సెక్రటరీ చాంబర్‌లో కొలువు దీరిన మంత్రి కొండా సురేఖను రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ నాడెం శాంతికుమార్ గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## బిఆర్ఎస్‌కు తంగళ్ళపల్లి జడ్పిటిసి దంపతుల రాజీనామా

**- రాజీనామా పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యకు పంపిన జడ్పిటిసి మంజూల దంపతులు**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



సిరిసిల్ల ఎమ్మెల్యేగా ప్రతినిధ్యం వహిస్తున్న కెటిఆర్ నియోజక వర్గంలో తంగళ్ళపల్లి మండల జడ్పిటిసి పుర్మాని మంజూల లింగారెడ్డి దంపతులు బిఆర్ఎస్ పార్టీకి ఆదివారం రాజీనామా చేశారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తూ రాజీనామా పత్రాన్ని జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యకు జడ్పిటిసి దంపతులు పంపారు. బిఆర్ఎస్ పార్టీ నుంచి తంగళ్ళపల్లి జడ్పిటిసిగా రెండు సార్లు గెలుపొందారు. ఈ క్రమంలో బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడం సిరిసిల్లలో రాజకీయంగా చర్చకు దారి తీస్తుంది. బిఆర్ఎస్‌కు రాజీనామా చేసిన వీరు త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు సమాచారం.

## నేటి విద్యార్థులే రేపటి పౌరులు

శంకరపట్నం, ప్రభాత వార్త:



డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే లాంటి మహనీయుల ఆదర్శాలను అలవర్చుకుని నేటి బాలలు రేపటి పౌరులుగా ఎదుగుతారని పే బ్యాక్ టు సొసైటి స్వచ్ఛంధ సంస్థ కరీంనగర్ కన్వీనర్ గాలిపల్లి కుమారస్వామి అన్నారు. శంకరపట్నం మండల కేంద్రంలో ఎస్‌సి హాస్టల్ విద్యార్థులతో ఆదివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ... విద్యార్థులు ప్రతిభవంతులుగా ఉండి ఆర్థిక పరిస్థితుల వలన వెనుకబడకుండా సంస్థ తరపున ఆర్థిక సాయం చేయనున్నట్లు ఆయన చెప్పారు. కోడిముంజ శంకర్, గాజుల బాలకృష్ణలు మాట్లాడుతూ.... స్వచ్ఛంధ సంస్థ ద్వారా ఎస్‌సి హాస్టల్ విద్యార్థులను ఆదుకుంటామని చెప్పారు. ఈ సమావేశంలో విద్యార్థులకు రాతపూర్వకంగా పరీక్ష నిర్వహించి వారికి బహుమతులను అందజేశారు. సీనియర్ విభాగంలో పి. శశాంక్, జి. రామ్ చందర్, కె. మణిచందర్, జూనియర్ విభాగంలో కె. మణిదీప్, కె. అన్వేష్, సబ్ జూనియర్ లు సిహెచ్ చరణ్, కె. శ్రేయాస్, ఏ. ధర్మతేజకు బహుమతులు అందజేశారు. బట్టలు, కొంతమేరకు ఆర్థిక సహాయం అందజేశారు.

## ఎమ్మెల్యే చింతకుంటను కలిసిన జెట్టి సతీష్

ఎలిగేడు,ప్రభాతవార్త :

పెద్దపల్లి నియోజకవర్గం నుండి అత్యధిక మెజార్టీతో గెలిచిన చింతకుంట విజయరమణారావును ఆదివారం ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని ఆయన స్వగృహంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు జెట్టి సతీష్ కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సత్కరించారు. వీరి వెంట కాంగ్రెస్ నాయకులు జెట్టి రాజు,జెట్టి వెంకటేశం,కలవేని ఆంజనేయులు,యాదగిరి చందు,కనుకుట్ల తరుణ్ అనంతయ్య అభినయులు ఉన్నారు.



## మంత్రి శ్రీధర్ బాబుకు ఘన స్వాగతం పలికిన ఉద్యమ నేత ఐలయ్య యాదవ్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల, ఐటి శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు బాధ్యతలు చేపట్టి మొట్ట మొదటిసారిగా పెద్దపల్లి జిల్లాకు వస్తున్న సందర్భంగా వారికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారికి స్వాగతం పలికి యాదవుల సాంప్రదాయంగా గొంగడి కప్పి గొర్రె పిల్లను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండేటి యాదవ్ తో పాటు ఉద్యమకారులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలో మడక గ్రామానికి సుల్తానాబాద్ నుండి బస్‌లో వస్తుండగా దిడ్డి పుష్పలత పర్స్ బస్సులో పోయింది. వెంటనే హుజురాబాద్ డిపో బస్ టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి బస్‌లో పర్స్ పోయిందని తెలియజేయగా అధికారులు ఆ బస్ కండక్టర్ కు కాల్ చేసి తెలియజేయగా అతను తీసి తన దగ్గర పెట్టుకుని మళ్ళీ బస్ రిటర్న్ సుల్తానాబాద్ కి వెళ్తుండగా బస్ ఆపి వారి పర్స్ అందులో 20,500 రూపాయల నగదు ఎటిఎం కార్డ్ ఇంకా మిగిలిన వస్తువులు అందజేశారు. కండక్టర్ అనిల్, డ్రైవర్ రాజేందర్ లు నిజాయితీగా వారి పర్సు వారికి అందజేసి వారి మానవత్వాన్ని చాటారు. వారికి వారి కుటుంబ సభ్యులు అలాగే బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ అభినందించారు.

## ఆటో డ్రైవర్ల రాస్తారోకో

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సులు ప్రవేశపెట్టడంతో ఆటోలలో ప్రయాణం చేసేందుకు ఎవరి రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని మండల కేంద్రంలో ఆదివారం రహదారిపై ఆటో డ్రైవర్లు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ లక్షల రూపాయలు పోసి ఆటోలు కొనుక్కొని మా కుటుంబాలను పోషించుకుంటున్నామని,మహిళలకు ఉచిత బస్సు కారణంగా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామన్నారు. ప్రభుత్వ స్పందించి ఆటో డ్రైవర్లకు తగు న్యాయం చేయాలని రహదారిపై బైఠాయించారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు ఎండి చాంద్ పాషా,మేకల చాంద్ పాషా,మేకల కుమార్‌యాదవ్,చల్ల చంద్రమౌళి,బర్ల తిరుపతి,రామటెంకి నందు,ఎండి రఫీక్,లింగమూర్తి,నాగరాజ్,కార్తీక్,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన అడవీ శ్రీరాంపూర్ కాంగ్రెస్ నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త.



తెలంగాణ రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబును హైదరాబాద్‌లోని సచివాలయంలో ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబుకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి, ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు మెంబర్స్ మూగ రవి, ఆకోజు అశోక్, తుమ్మల సదయ్య, బొనగాని రమేష్, ఆర్ఎంపి వైద్యుడు, రాంరాజయ్య, గ్రామ యూత్ అధ్యక్షుడు వీరగోని అంజి, సీనియర్ నాయకులు లక్కం ప్రభాకర్, సిద్ధం సదానందం, మూగ సంపత్, చొప్పరి రాజయ్య, మార్త మల్లేష్, దామ శ్రావణ్, మండల రాజు తదితరులున్నారు.

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు ఘన స్వాగతం

చందుర్తి, ప్రభాతవార్త.



వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్‌గా నియామకమై మొదటి సారిగా సిరిసిల్లా జిల్లా కేంద్రానికి, వేములవాడ నియోజక వర్గానికి విచ్చేసిన ఆది శ్రీనివాస్‌కు చందుర్తి మండల కాంగ్రెస్ నాయకులు భారీ స్వాగతం పలికారు. జడ్పిటిసి నాగం కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి, జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ముస్కు పద్మ మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఆది శ్రీనివాస్‌ను గజమాలతో సత్కరించారు. జిల్లా సరిహద్దు జిల్లెలకు వెళ్లి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలోట నాయకులు మ్యాకల పర్శ రాములు, దారం హనుమంత రెడ్డి, కనకరాజు, ధర్మపురి, శ్రీనివాస్, సంతపురి బాలు, ముస్కు అజయ్, నాగిరెడ్డి, శ్రీనివాస రెడ్డి తదితరులున్నారు.

## పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను తిరిగి బాధితునికి అప్పగించిన ఎస్ఐ

ముస్తాబాద్, ప్రభాతవార్త.

ముస్తాబాద్ మండలం మేజర్ గ్రామ పంచాయతీ ముస్తాబాద్‌కు చెందిన చందు అనే వ్యక్తి గత కొన్ని రోజుల క్రితం మొబైల్ ఫోన్ మిస్ అయినట్లు స్థానిక పోలీస్ స్టేషన్‌లో సెల్‌ఫోన్‌కు సంబంధించిన వివరాలను తెలియజేశారు. పోలీసులు సిఈఐఆర్ అనే యాప్ దా ్వరా మొబైల్ ఫోన్ ఆచూకీ తెలుసుకొని ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఆదివారం ఫోన్ పోగొట్టుకున్న బాధితున్ని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి, ఎస్ఐ కే.శేఖర్ రెడ్డి చేతుల మీదుగా ఫోన్‌ను అప్పగించారు. ఆయనతోపాటు కానిస్టేబుల్ రాజశేఖర్, సిబ్బంది ఉన్నారు. ఎవరైనా తమ మొబైల్ ఫోన్‌ను పోగొట్టుకునేందుకు ఫోన్‌కు సంబంధించిన వివరాలను పోలీస్ స్టేషన్‌లో తెలియజేస్తే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్ ఆచూకీ తెలుసుకొని, తిరిగి అప్పగించడం జరుగుతుందని, ఈ అవకాశాన్ని ప్రతీ ఒక్కరూ వాడుకోవాలని ఎస్ఐ కే.శేఖర్ రెడ్డి సూచించారు.



# కష్టపడి.. పట్టుపట్టి.. పోటీలో ఎదురీది.. జాబ్ కొట్టిన యువతి, యువకులు

- హుజురాబాద్ డివిజన్‌లో 131 మంది పోలీస్ కానిస్టేబుళ్లుగా ఎంపిక.. సర్వత్ర హర్షం

**జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు... అంటారు మన పెద్దలు.. నేటి యువతరంలో పట్టుదల ఉంటే.. పట్టుకొమ్మ అనేది దొరికితీరుతుందని, ఈ యువతి, యువకులు నేటి ఈ నవతరానికి నూతన సందేశాన్నిచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద, మధ్య తరగతి కుటుంబాలలో పుట్టి పెరిగి, సర్కార్ బళ్లలో సదువులు సదివి, ప్రభుత్వ కొలువులు సంపాదించిన ఘనత ఈ యువతి, యువకులదే. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట, హుజురాబాద్, కమలాపూర్, వీణవంక, ఇల్లందకుంట మండలాల పరిధిలోని యువత కరీంనగర్ జిల్లాకే ఉద్యోగాల వేటలో ఎదురీది ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించిన ఘనత ఈ ప్రాంత యువతి, యువకులకే దక్కింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంవత్సరం క్రితం టిఎస్పి (తెలంగాణ స్పెషల్ పోలీస్), సివిల్ పోలీస్, ఎఆర్ పోలీస్ (ఆర్మ్‌డ్ రిసర్వ్‌డ్ పోలీస్) శాఖలలో పెద్ద మొత్తంలో ఉద్యోగ నోటిఫికేషన్లు ప్రకటించారు. అప్పటికే లాక్‌డౌన్ తర్వాత అనేక రంగాలలో ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు కోల్పోయిన యువతి, యువకులు నిరాశ, నిస్పృహాలకు లోనుకాకుండా పట్టుబట్టి, అవకాశం ఉన్న ప్రతిచోట కోచింగ్‌లకు వెళ్లి, అవకాశాలు లేనిచోట ఇంటి వద్దనే స్టడీ మెటిరియల్‌తో కష్టపడి చదవి, ఎదురైన ప్రతి ఉద్యోగానికి పరీక్షలు రాయసాగారు. వేలాది మంది నిరుద్యోగులు హుజురాబాద్ ప్రాంతం నుండి పోలీస్ ఉద్యోగ నియమకాలకు పరీక్షలు రాసారు. 5మండలాల పరిధిలో ఎంపికైన 131మంది యువతి, యువకులలో అధిక సంఖ్యాకులు పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో ఎంటెక్, ఎంబిఎ, ఏంఎ, ఎంఎస్సి, ఎంసిఎ, ఇతర ఉన్నత విద్యలు అభ్యసించిన వారు కాగా, మిగతావారు బిటెక్, బిఎ, బిఎస్సి, బిబిఎ లాంటి ఉన్నత చదువులు చదివిన యువతి, యువకులు కానిస్టేబుల్ నౌకరి సాధించడానికి రెండు సంవత్సరాల పాటు అహర్నిశలు కష్టపడి ఉద్యోగం సాధించినట్లు వారు వెల్లడించారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలో వేలాది మంది యువతి, యువకులు ఉన్నతమైన పోస్ట్ గ్రాడ్యుయేషన్ చదవులు చదివి, పిహెచ్‌డిలు చేసినవారు సైతం ప్రభుత్వ ఉద్యోగం గ్రూప్-1 మొదలుకుని, గ్రూప్-4 వరకు ఏ స్థాయి ఉద్యోగాన్నైన వదలకుండా కష్టపడుతున్నట్లు వారు పేర్కొంటున్నారు. రెండోవసారి గ్రూప్-2 పరీక్ష రాసినప్పుడు ఉద్యోగాలు వచ్చినట్టే వచ్చి, చేజారిపోయాయని, పలువురు ఆవేదన వ్యక్తం చేసారు. తమకు ప్రభుత్వ ఉద్యోగాలు రావడం పట్ల ఎంపికైన అభ్యర్థుల తల్లిదండ్రులలో సంతోషం వెల్లివిరుస్తున్నదని, తమ తోబుట్టువులు సైతం తమరిని ఆధారిస్తున్నారని ఎంపికైన అభ్యర్థులు వెల్లడించారు. జమ్మికుంట మండలంలో 22మంది, హుజురాబాద్ మండలంలో 26మంది, ఇల్లందకుంట మండలంలో 19మంది, వీణవంక మండలంలో 24మంది, కమలాపూర్ మండలంలో 40మంది అభ్యర్థులు కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు.



**వీణవంక మండలం** కనపర్తి గ్రామానికి చెందిన ముత్యాల ప్రవళిక తండ్రి హుస్సేన్, బిటెక్ పూర్తి చేసింది. ప్రవళిక నాలుగు సంవత్సరాల పాటు కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపరేషన్ అయ్యానని, పేద కుటుంబానికి చెందిన తాను ఏదైన ప్రభుత్వం ఉద్యోగం సాదించాలన్న పట్టుదలతో, కష్టపడి సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపిక కావడం పట్ల తన కుటుంబంలో సంతోషం వ్యక్తం అవుతుందన్నారు.



**జమ్మికుంట** మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంటకు చెందిన గుర్రపు మమత తండ్రి రాంచందర్, బిటెక్ పూర్తి చేసింది. ప్రభుత్వ ఉద్యోగం ఏదైన సంపాదించాలని పట్టుదలతో కాంపిటేటివ్ ఎక్జామ్స్, బ్యాంకు ఎక్జామ్స్ ప్రిపేర్ అవుతున్న సమయంలో కానిస్టేబుల్ నియామక నోటిఫికేషన్ పడడంతో ఒక ఆరుమాసాల పాటు కోచింగ్‌కు వెళ్లి కష్టపడి చదవడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగం రావడం వల్ల తనకు, తన కుటుంబంకు సంతోషంగా ఉందన్నారు.



**మోత్కులగూడెంకు** చెందిన మారెల్లి సాయిశృతి తండ్రి లక్ష్మణ్, బిటెక్ పూర్తి చేసింది. చిన్నతనంలో తండ్రిని కోల్పోయిన శృతిని, తల్లి జ్యోతి కష్టపడి ఉన్నత చదువులు చదివించింది. కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపరేషన్ అవుతున్న తరుణంలో ప్రభుత్వ పరంగా పోలీస్ కానిస్టేబుళ్ల నియామక నోటిఫికేషన్ రావడం తమకు ఎంతో ఉత్సాహానిచ్చిందన్నారు. తన తల్లి సహకారంతో రెండు సంవత్సరాలు కష్టపడి కానిస్టేబుల్ ఉద్యోగం సంపాదించడం పట్ల తనకు, తన తల్లి సంతోషంగా ఉందన్నారు.



**కమలాపూర్ మండల** కేంద్రానికి చెందిన మంద రాజ్‌కుమార్ తండ్రి బిక్షపతి బిటెక్ పూర్తి చేసారు. పోటీ పరీక్షల కోసం ఆరు మాసాల పాటు కోచింగ్‌కు వెళ్లడం జరిగిందని, కష్టపడి పరీక్షలకు ప్రిపేర్ అవుతుండగా కానిస్టేబుళ్ల నియామక నోటిఫికేషన్ తనకు మనోధైర్యాన్నిచ్చిందని, తన తండ్రి గీత పారిశ్రామిక వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న కటుుంబమని, తనకు ప్రభుత్వ ఉద్యోగం రావడం పట్ల తన కుటుంబంలో సంతోషం వ్యక్తం అవుతుందన్నారు.



**వీణవంక మండలం** కనపర్తి గ్రామానికి చెందిన తడిగొప్పుల చందు తండ్రి శ్రీనివాస్ బిఎస్సి కంప్యూటర్స్ (అగ్రికల్చర్ డిప్లొమా) పూర్తి చేసాడు. కాంపిటేటివ్ పరీక్షల కోసం రెండు పర్యాయాలు కోచింగ్ సెంటర్‌లో శిక్షణ పొంది కష్టపడి చదువుతున్న సమయంలో కానిస్టేబుల్ నియామక నోటిఫికేషన్ తనలో ఉత్తేజాన్ని నింపిందని, తన తల్లిదండ్రుల సహాకారంతో చదవి, సివిల్ కానిస్టేబుల్ ఎంపిక కావడం పట్ల తనతో పాటు తన కుటుంబంలో సంతోషాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. 5మండలాల పరిధిలో కానిస్టేబులుగా 131మంది అభ్యర్థులు ఎంపిక కావడం పట్ల కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్, హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్‌రెడ్డి, కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కనుమల్ల విజయ, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు, హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందె రాధికలు కానిస్టేబుల్‌గా ఎంపికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పెద్దపల్లి ప్రజల చిరకాల స్వప్నం బస్ డిపోతోపాటు బైపాస్ రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేస్తాం






- ప్రజలకు ఇచ్చిన ప్రతి మాట కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుంటుంది
- రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తొలిసారిగా పెద్దపల్లి జిల్లా ప్రాంతానికి మొదటిసారిగా వస్తున్న సందర్భంగా పెద్దపల్లి శాసన సభ్యులు ఎమ్మెల్యే విజయ రమణా రావుతోపాటు ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు లక్ష్మణ్ కుమార్, రామగుండం శాసన సభ సభ్యులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు సుల్తానాబాద్ నుంచి భారీ సంఖ్యలో కార్యకర్తలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పెద్దపల్లికి చేరుకున్న మంత్రి శ్రీధర్‌బాబు, కమాన్ కూడలి వద్ద ఈ సందర్భంగా పెద్దపల్లి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. పెద్దపల్లి జిల్లా ప్రజల చిరకాల స్వప్న బస్ డిపోతోపాటు బైపాల్ రోడ్డు నిర్మానం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి త్వరలోనే ఏర్పాటుకు నిర్ణయంతీసుకుంటామని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే విజయ రమణా రావు సిఎం రేవంత్ రెడ్డికి అతి సన్నిహితుడని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని మంథని నియోజక వర్గం, అలాగే రామగుండం, పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించిన పెద్దపల్లి జిల్లా ప్రజలకు మంత్రి శ్రీధర్‌బాబు కృతజ్ఞతలు తెలిపారు. ఏవైతే కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం రెండు రోజులలోనే రాష్ట్ర వ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం ఏర్పాటు చేశారని, అదేవిధంగా గతంలో ఉన్న రాజీవ్ ఆరోగ్యశ్రీ ఐదు లక్షల రూపాయలకు ఉన్న రాజీవ్ ఆరోగ్య శ్రీని ప్రస్తుతం 10లక్షల రూపాయలకు పెంచడం జరిగిందని, ఈ పథకం పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన అన్నారు. అదేవిధంగా మరికొద్ది రోజుల్లో మరో రెండు పథకాలు ప్రవేశ పెట్టబోతున్నామని తెలిపారు. రామగుండం మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చెప్పిన పలు అంశాలు రామగుండంలోని కార్మికుల హక్కులు, ప్రధానంగా ఆర్ఎఫ్‌సిఎల్, ఎన్టీపీసీ పవర్ హౌస్ సమస్యల పట్ల కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు తనకు వివరించారని పేర్కొన్నారు. త్వరలోనే నిరుద్యోగ యువతకు సంబంధించిన ఉపాధి అవకాశాలు సమగ్ర ప్రణాళిక తయారు చేసి ఆర్ఎఫ్‌సిఎల్, సింగరేణి, మంథని, అలాగే పెద్దపల్లి ప్రాంతానికి సూక్ష్మ, మధ్య తరగతి పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఏ విధంగానైతే కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎమ్మెల్యేలుగా గెలిపించారో అదేవిధంగా కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానిగా గెలిపించుకోవాలని కార్యకర్తలకు, ప్రజలకు మంత్రి శ్రీధర్‌బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మినుపాల స్వరూప రాణి ప్రకాష్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, కౌన్సెలర్ కొలిపాక శ్రీనివాస్, సంధ్య చిరంజీవి, మత్స్య శాఖ చైర్మన్ కొలిపాక నర్సయ్య, పెగడ రమేష్, గుజ్జుల కుమార్, రవికుమార్, అంతటి అన్నయ్య గౌడ్, శ్రీమాన్, టిపిసిసి ప్రచార కార్యదర్శి కోట శ్రీనివాస్ గౌడ్, గంట రమేష్, మహిళా అధ్యక్షురాలు ఈర్ల స్వరూప తదితరులున్నారు.

## అలుగునూర్‌లో మంత్రి శ్రీధర్ బాబుకు ఘన స్వాగతం




**తిమ్మాపూర్;** ప్రభాత వార్త: శాసన సభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు బాద్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా జిల్లాకు రావడంతో తిమ్మాపూర్ మండలం అలుగునూర్ చౌరస్తా వద్ద అంతర్జాతీయ రోల్ బాల్ క్రీడాకారుడు గట్టు అనిల్ గౌడ్ ఆద్వర్యంలో అదివారం స్వాగతం పలికారు. భారీ క్రేను సహాయంతో గజమాల మంత్రికి వేశారు. ఉమ్మడి జిల్లామంత్రిగా, మంథని నియోజకవర్గ ఎమ్మెల్యేగా శ్రీధర్ బాబుఎంతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. మంత్రిగా మరింత అభివృద్ధి చేస్తారని ఆనందం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలనలో జిల్లా మరింత అభివృద్ధి జరుగుతుందని క్రీడాకారులకు సముచిత ప్రాధాన్యం, గుర్తింపు ప్రభుత్వం కల్పిస్తుందని అంతర్జాతీ క్రీడాకారుడు గట్టు అనిల్ గౌడ్ అన్నారు.

## గురుకుల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

**చొప్పదండి ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ప్రవేశానికి గాను దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని చొప్పదండి సాంఘిక సంక్షేమశాఖ బాలికల గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి తెలిపారు. ఈ మేరకు ఉన్నతాధికారులు నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. గురుకులంలో ఐదవ తరగతిలో ప్రవేశానికి గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని అన్నారు. 2023-24 విద్యా సంవత్సరంలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు గురుకులంలో దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. ఈనెల 18 నుండి 2024 జనవరి 6 వరకు దరఖాస్తులు చేసుకునేందుకు చివరి తేది అని తెలిపారు. సంబందిత దరఖాస్తులను 100 రూపాయల ఫీజు చెల్లించి ఆన్‌లైన్‌లో సమర్పించాలని కోరారు. ఈవిద్యార్థులకు 2024 ఫిబ్రవరి 11న ఉదయం 11 గంటల నుండి మద్యాహ్నం ఒంటిగంట వరకు ప్రవేశ పరీక్షలు సంబందిత ప్రవేశ పరీక్ష కేంద్రాలలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న 4వ తరగతి బోనఫైడ్ లేదా స్టడి సర్టిఫికెట్ ఆన్‌లైన్‌సమర్పించాల్సి ఉంటుందని అన్నారు. ఒక సెల్ నెంబర్‌తోఒకే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. తప్పుడు సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అర్హత గల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు

- తంగళ్ళపల్లిలో పార్టీ నాయకుల, కార్యకర్తలతో భారీ ర్యాలీ
- గజమాల వేసి, శాలువాలతో సన్మానించి, పూలబొకేలను అందజేసిన నేతలు



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** తంగళ్ళపల్లి మండలం జిల్లేళ్ళ గ్రామం వద్ద వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి, పార్టీ శ్రేణులు ఆదివారం ఘన స్వాగతం పలికారు. విప్‌గా ఎన్నికై మొదటి సారి జిల్లాకు వచ్చిన ఆది శ్రీనివాస్‌కు జిల్లెల్ల క్రాసింగ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. అనంతరం జిల్లెల్ల నుంచి తంగళ్ళపల్లికి భారీ కాన్వాయ్‌తో ర్యాలీగా వచ్చిన ఆది శ్రీనివాస్‌కు మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికి గజమాల, శాలువాలు వేసి పూలబొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండల కేంద్రంలో భారీ ర్యాలీ తీసి రాజీవ్ గాంధీ, కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలకు ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డిలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్‌కు ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జలగం ప్రవీణ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగుల సత్యనారాయణ, కనిమేని చక్రధర్ రెడ్డి, గడ్డం నర్సయ్య, వైద్య శివ ప్రసాద్, లింగాల భూపతి, మండల కాంగ్రెస్ నాయకులు మచ్చ శ్రీనివాస్, నేరెళ్ల నరసింగం, గుగ్గిళ్ల శ్రీకాంత్, మునిగల రాజు, చుక్క శేఖర్, చోటు, ఆసరి బాలరాజు యాదవ్, భరత్, పరుశ రాములు, బాలు, అభి, మహిళా నాయకురాలు హారిక రెడ్డి, లింగం రాణి, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# అల్ఫోర్స్ మ్యాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్ (అమాట్) కు విశేష స్పందన

**కరీంనగర్ ప్రభాతవార్త:** కరీంనగర్ వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో వేడుకగా నిర్వహింపబడిన అల్ఫోర్స్ మ్యాథ్స్ ఒలంపియాడ్ టెస్ట్(అమాట్) నిర్వహణకు ముఖ్య అతిధిగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రరెడ్డి హాజరైయ్యారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి శ్రీనివాస రామానుజన్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా పుష్పాంజలి ఘటించారు. విద్యార్థుల సమక్షంలో ప్రశ్నపత్రాలను విడుదల చచేసి పరీక్ష రాసే విధానాన్ని వారు వర్ణించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశ గణిత శాస్త్ర అభివృద్ధికి, గణిత శాస్త్రానికి నూతన అధ్యాయాన్ని కనుగొన్న మహనీయుడు శ్రీనివాస రామానుజన్ అని, భారతదేశ గణిత శాస్త్రానికి ఎనలేని కృషి చేశారని, వారి ఆలోచన విధానం చాలా స్ఫూర్తిదాయకమైనదని అన్నారు. జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీనివాస రామానుజన్‌ని స్మరించుకుంటూ వారి ఆశయ సాధనకై పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో 6 నుండి 10వ తగరతి విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో పరీక్షను గంట పాటు నిర్వహించడం జరిగిందని తెలుపుతూ ప్రతి విద్యార్థి రామానుజన్ ఆశయాలకు అనుగుణంగా, వారు నిర్దేశించిన మార్గ దర్శకాలను పాటిస్తూ నూతన విషయాలను తెలుసుకోవాలని చెప్పారు. ఇందుకు చాలా మంది విద్యార్థులు ఆకర్షితులై గణిత శాస్త్రంలో సులభ విషయాలను నేర్చుకొని ముందంజలో ఉండడానికి కృషి చేయాలని కోరారు. అత్యుత్తమ ప్రదర్శన కనబర్చినటువంటి విద్యార్థులకు ఈనెల 22వ తేదీన కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అట్టహాసంగా నిర్వహింపబడే జాతీఅయ గణిత దినోత్సవ వేడుకలలో అతిథుల చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేయడం జరుగుతుందని వారు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో నిర్వహించినటువంటి ఈ పరీక్షలో సుమారు 12,600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఇంతటి అపూర్వ సన్పందన అందించిన విద్యాసంస్థల యాజమాన్యాలకు, ఉపాధ్యాయులకు, పరీక్షలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చుడానికై విశేష కృషి చేసిన విద్యార్థులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పరీక్షకు హాజరైన విద్యార్థులు ప్రశ్నపత్రాల రూపకల్పన, పరీక్షకు కావల్సిన వనరులను ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ యాజమాన్యానికి ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రిన్సిపాల్స్, టీచర్స్, తల్లిదండ్రులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు.



# కరీంనగర్ వార్త

# అవినీతికి బ్రాండ్ అంబాసిడర్లుగా బీఆర్ఎస్ నేతలు

- అధికారం ఊడగొట్టిన అవినీతి ఆగడం లేదు
- మేయర్ సునీల్‌రావు ప్రైవేట్ సైన్యంతో కోట్లు దండుకుంటున్నారు
- కరీంనగర్‌ను కబ్జాలకు, కరప్షన్‌కు కేరాఫ్‌గా మార్చిన కమలాకర్
- నగరపాలక సంస్థలో జరుగుతున్న అక్రమాలపై విజిలెన్స్, అవినీతిపై ఎసిబితో విచారణ చేయాలి
- నిధులు ఇవ్వాలని కాంగ్రెస్ ముందు మేయర్ దేహి అని చేయి చాచడం సిగ్గుచేటు
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిల్లపు రమేశ్



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** బీఆర్ఎస్ పార్టీ అధికారం కోల్పోయి దాదాపు 14 రోజులు గడుస్తున్నప్పటికీ ఇంకా అధికారంలో తామే ఉన్నామని విర్రవీగుతూ నగర మేయర్ సునీల్‌రావు అధికార దాహంతో ప్రతిచోట అవినీతికి పాల్పడుతున్నారని, నగరపాలక సంస్థతో అన్ని అనుమతులతో ఇంటి నిర్మాణాలు చేపడుతున్నటువంటి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, తాను ఏర్పాటు చేసుకున్న ప్రైవేటు సైన్యాన్ని, నూతనంగా నిర్మిస్తున్న ఇండ్ల వద్దకు పంపుతూ, అధికారులతో ఒత్తిడి పెంచి ఉన్న కాడికి ఊడ్చుకుందామనే దురాశతో, లేనిపోని కారణాలు చూపుతూ విచ్చలవిడిగా ప్రజల వద్ద డబ్బులు వసూలు చేస్తున్నారని, తమ దగ్గర ఇందుకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయని మాజీ డిప్యూటీ మేయర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుగ్గిళ్ళపు రమేష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం నగరంలోని ఓ ప్రైవేటు కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుగ్గిళ్ళపు రమేష్ మాట్లాడుతూ.. నగరపాలక సంస్థను మేయర్ సునీల్ రావు ప్రైవేటు సైన్యంలా మార్చి వందల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. మంత్రి గంగుల కమలాకర్ పేరు చెప్పి నయా రకం మోసాలకు తెరదించుతూ అపార్ట్మెంట్ల నిర్మాణం నుంచి స్మశాన వాటికల వరకు, బడా కంపెనీల నుంచి చిరు వ్యాపారుల వరకు ఇలా ఎవరిని వదలకుండా డబ్బులు వసూలు చేశారని విమర్శించారు. ఇక తెలంగాణలో నియంత కేసీఆర్ పాలన విరగడైందని, కరీంనగర్‌లో మాజీ మంత్రి గంగుల కమలాకర్‌తో పాటు అతడి తొట్టి గ్యాంగ్ పాల్పడిన అరాచకాల నుంచి, దాస్య శృంఖలాల నుంచి స్వేచ్ఛ లభించిందని అందనుకు నగర ప్రజలు సంబరాలు చేసుకున్నారని చెప్పారు. గంగుల కమలాకర్ కరీంనగర్ నగరాన్ని కమిషన్లకు, భూ కబ్జాలకు కేరాఫ్‌గా మార్చారని, తెలంగాణ కేసీఆర్ కుటుంబం కరీంనగర్‌లో గంగుల కుటుంబంతో పాటు అతడి అనుచరులు రాత్రింబవళ్లు దోచుకుంటూ దోపిడీకి పాల్పడ్డారని దుయ్యబట్టారు. అందుకే దాదాపు 89వేల పైచిలుకు ప్రజలు బండి సంజయ్ కుమార్‌ను తమ ప్రతినిధిగా ఎన్నుకోవడానికి సాహసోపేతంగా ఓటేశారన్నారు. ఎన్నికల ముందు సవాల్ చేసి మొహం చాటేసిన నీచ చరిత్ర మేయర్ సునీల్ రావు, చల్లా హరిశంకర్‌దని అన్నారు. కరీంనగర్‌లో సామాన్యడు ఇల్లు కట్టాలంటే గజగజలాడే పరిస్థితి నెలకొందన్నారు. నగరంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది అభివృద్ధి డొల్లాగా అవినీతికి పరాకాష్టకు చేరుకుందని మండిపడ్డారు. కోట్లాది రూపాయల నిధులు ఇవ్వమని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 14 రోజులకే చేయి చాపుతున్న మేయర్ సునీల్ రావు పరిస్థితి చూస్తుంటే దేహి అని బిక్షం అడుక్కుంటున్నట్లు కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. నగర పాలక సంస్థలో గత కొద్ది సంవత్సరాలుగా లాంగ్ స్టాండింగ్‌లో ఉన్నటువంటి ఇంజనీరింగ్ విభాగం అధికారులను తక్షణమే బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. బల్దియాలో మేయర్‌తో పాటు మాజీ మంత్రికి వంత పాడిన అధికారులపై ఏసీబీతో విజిలెన్స్‌తో విచారణ జరిపించాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. త్వరలో మేయర్ తో పాటు అధికారులందరిపై ఏసీబీకి విజిలెన్స్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. బల్దియాలో ఒంటెద్దు పోకడలకు పోయి అనవసరంగా ప్రజలను వేధిస్తే నగరపాలక సంస్థ కార్యాలయాన్ని ముట్టడించడంతో పాటు దశలవారీగా బీజేపీ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తోందని హెచ్చరించారు. రాబోయే పార్లమెంట్ మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ విజయదుందుభి మోగిస్తుందని, బల్దియాపై కాషాయ జెండా ఎగరవేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు కొలగాని శ్రీనివాస్, దురిశెట్టి అనుప్ కుమార్, నాయకులు బండ రమణారెడ్డి, బంగారు రాజేంద్రప్రసాద్, శివరామకృష్ణయ్య, రాపర్తి ప్రసాద్, కటకం లోకేష్, ఎన్నం ప్రకాష్, నాగసముద్రం ప్రవీణ్, సుధాకర్ పటేల్, అవదుర్తి శ్రీనివాస్, పురం హరి, వాసు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్‌లో రసవత్తరంగా జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలు

- రాష్ట్ర స్థాయి ఛాంపియన్షిప్‌కు ఎంపిక



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** వెలిచాల క్రాస్‌రోడ్‌లో ఆదివారం ఏర్పాటు చేసినటువంటి జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలను కరీంనగర్ జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ వి.నరేందర్ రెడ్డి, సురభి వేణుగోపాల్, కార్యదర్శి, ఇతర ప్రతినిధులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకై చేయూతనివ్వాలని, కాలుష్యాన్ని నివారించాలని, క్రీడారంగ అభివృద్ధికి బాటలు వేయాలని అన్నారు. జిల్లా అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో అనేక పోటీలను నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. కరీంనగర్ జిల్లాలో సైక్లింగ్‌కు చాలా ప్రాధాన్యత పెరిగిందని, ఇందుకు నిదర్శనం పలువురు జాతీయ క్రీడాకారులు మన జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించారని, వివిధ స్థాయిలలో క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించి ఉత్తమమైన స్థానాలను ఏర్పరుచుకున్నారని చెప్పారు. ఆదివారం నిర్వహింపబడిన అండర్ 14, 16, 18, 23 బాలబాలికలకు పోటీలకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి అపూర్వస్పందన వచ్చిందని, సుమారు 150 మంది క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు అండర్ 14 బాలుర విభాగంలో జి.విరార్, అండర్ 16 బాలుర విభాగంలో వి.హృషికేష్, బి.శుషీల్, సిహెచ్.అంజీష్, అండర్ 18 బాలుర విభాగంలో ఎం.హర్షిత్, అండర్ 23 బాలుర విభాగంలో ఎండి.రహమత్ ఎంపికైయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ రాష్ట్ర స్థాయిలోనూ అద్భుత ప్రదర్శన కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. జిల్లా బాధ్యులు, తల్లిదండ్రులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రం అప్పుల్లో ఉందని విష ప్రచారం చేస్తున్నారు

- రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గులాభీ జెండా ఎగురవేస్తాం
- మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్

**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 17, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం అప్పుల్లో ఉందని విష ప్రచారం చేస్తున్నారని మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ ఆరోపించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో పిసిసి అద్యక్షులు రేవంత్ రెడ్డి, ఎంపి బండి సంజయ్ కుమార్‌లు ప్రభుత్వం గత ఐదు సంవత్సరాల్లో చేసిన అభివృద్ధిపై పచ్చి అబద్దాలు మాట్లాడి విష ప్రచారం చేశారని తెలిపారు. కాంగ్రెస్, బిజెపి చేసిన విష ప్రచారాన్ని తిప్పి కొట్టలేకపోయామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు పల్లెంలో పెట్టించి ఇచ్చామని తాను విలేకరుల సమావేశంలో మాట్లాడితే బిజెపి ఎంపి బండి సంజయ్ తన మాటలను తప్పుబడుతూ తెలంగాణలో ఒకటో తేదిన జీతాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారని తెలిపారు. బండి సంజయ్ మాటలకు తాను జవాబు చెప్పడానికి సిద్దంగా ఉన్నానని చెప్పారు. దేశంలోని మోడి నాయకత్వంలో ఉన్న ప్రభుత్వం విడుదల చేసిన లెక్కల ప్రకారం ఆర్‌బిఐ నివేదిక ప్రకారం సొంత పన్ను వసూళ్లలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందన్నారు. సొంత పన్నుల రాబడులు 84.2 శాతంగా నిర్ణయించడం జరిగిందని దేశంలో హర్యానా 86.9 శాతం తరువాత రెండో రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో మహరాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, పంజాబ్, గోవా, రాజస్థాన్, మద్యప్రదేశ్, బీహర్ రాష్ట్రాలు సొంత పన్నుల వసూళ్లలో తెలంగాణకు దరిదాపుల్లో కూడ లేవన్నారు. దేశంలో తెలంగా కంటే మరో 26 రాష్ట్రాలు అప్పుల్లో తెలంగాణ కంటే ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ప్రతిపక్ష బిజెపి, కాంగ్రెస్ నాయకులు తెలంగాణ అప్పుల రాష్ట్రంగా మార్చారని పదేపదే విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం సృష్టించిన సంపద గురించి వారు మాట్లాకపోవడం బాదకరమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో భవన నిర్మాణాలు, ప్రాజెక్ట్‌లు, సబ్‌స్టేషన్‌లు నిర్మించి ప్రజల ముందు ఉంచామని వినోద్ కుమార్ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్, పాలమూరు ఎత్తిపోథల ప్రాజెక్ట్ ఖమ్మం జిల్లాలో నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్ట్, భక్త రామదాస్ ప్రాజెక్ట్‌లు నిర్మిస్తున్నామని వెల్లడించారు. కరీంనగర్‌లో బండి సంజయ్ బిఆర్ఎస్ పార్టీ అయిపోయిందని అంటున్నాడని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి పోటీ కాంగ్రెస్ పోటీ అని అబద్దాలు ప్రచారం చేస్తున్నాడని ఆరోపించారు. కానీ రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బలమైన ప్రతిపక్షం బిఆర్ఎస్ పార్టీ గులాభీ జెండా మాత్రమేనని తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో గులాభీ జెండా ఎగురవేస్తామని దీమా వ్యక్తం చేశారు. బండి సంజయ్, రేవంత్ రెడ్డిలు విష ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్ రావు, జడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ రాఘవరెడ్డి, సెస్ చైర్మన్ చిక్కాల రామరావు, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అద్యక్షులు జిందం చక్రపాణి, సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్, బండ నర్సయ్య, జక్కుల నాగరాజు పాల్గొన్నారు.



# వాసవీ క్లబ్ సమాజానికి చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకం

**వాసవి క్లబ్ అధ్యక్షుడు రవికంటి నీలకంఠం**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



వాసవీ క్లబ్ సమాజానికి చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమని వాసవి క్లబ్ అధ్యక్షుడు రవికంటి నీలకంఠం అన్నారు. వాసవి క్లబ్ సభ్యులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ జమ్మికుంట పట్టణంలో 2017 సంవత్సరంలో 40 మంది సభ్యులతో ప్రారంభమై ప్రస్తుతం 270 మంది సభ్యులతో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ వాసవి క్లబ్ విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. 2023 సంవత్సరంలో వాసవి క్లబ్ సభ్యులు, చందాదారుల సహకారంతో సుమారు 4 లక్షల రూపాయలతో వివిధ సేవా కార్యక్రమాల్లో భాగంగా నిరుపేదలకు దుప్పట్ల పంపిణీ, వసంత పంచమి సందర్భంగా సరస్వతి శిశు మందిర్ లో విద్యార్థులకు నోట్ బుక్స్, పలకలు, బలపాల పంపిణీ, ఉగాది పంచాంగ శ్రవణం, గో సేవ కార్యక్రమం , పండితులకు సన్మానం, స్థానిక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించారు. ఆబాది జమ్మికుంటలోని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సౌకర్యం కోసం ప్రింటర్ అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు రవికంటి నీలకంఠం, ప్రధాన కార్యదర్శి అయిత రమేష్, కోశాధికారి గుడివాడ సతీష్, వాసవి క్లబ్ ప్రారంభ అధ్యక్షులు ఆకినపల్లి శ్రీనివాస్, గాందె ప్రవీణ్, జోనల్ చైర్మన్ గంప సురేందర్, రీజినల్ చైర్మన్ రాజా, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# హోటల్స్‌లో మద్యం ఏరులై పారుతున్న పట్టించుకుని ఎక్సైజ్ అధికారులు

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలోని హోటళ్ళల్లో మద్యం ఏరులై పారుతున్న ఎక్సైజ్ అధికారులు పట్టించుకోవడం లేదని పిడిఎస్‌యు ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అంగిడి కుమార్ ఆరోపించారు. సామాన్య ప్రజలు బిర్యాని సెంటర్లు, హోటల్స్ లో వెళ్ళడానికి భయభ్రాంతులకు గురి అవుతున్నారని మద్యం మత్తులో బకరినొకరు కొట్టుకుంటున్నారని, దీనికి పూర్తి బాధ్యత సంబంధించిన ఎక్సైజ్ అధికారులు బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. పర్మిషన్ లేకుండా అనుమతులు లేకుండా మద్యం అమ్ముతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. సామాన్య ప్రజలు వెళ్ళేందుకు ఇలాంటి పరిస్థితుల నేపథ్యం జమ్మికుంట పట్టణంలో భయభ్రాంతులకు గురవుతున్నారని ప్రజలు బిర్యాని సెంటర్స్ హోటల్స్‌కి వెళ్ళాలంటే ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. వెంటనే బిర్యాని సెంటర్స్ హోటల్స్ పైన తనిఖీలు నిర్వహించి వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధించిన ఎక్సైజ్ శాఖ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నామని, లేని యెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు.



# జాతీయ కరాటే పోటీలో సత్తా చాటిన జమ్మికుంట గురుకుల విద్యార్థులు

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



మూడవ నేషనల్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్ కరాటే చాంపియన్ పోటీలు కాజీపేట వాసవి కళ్యాణి మండపంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలుర) జమ్మికుంట కు చెందిన విద్యార్థులు జాతీయ కరాటే పోటీలలో పాల్గొని సత్తా చాటారు. జాతీయ స్థాయి కరాటే పోటీలలో పాల్గొని బహుమతులు సాధించిన సిహెచ్ లక్ష్మణ్ 13 సంవత్సరాల విభాగంలో కటాస్ లో గోల్డ్ మెడల్, డి. సాత్విక్ 12 సంవత్సరాల విభాగంలో కటాస్‌లో గోల్డ్ మెడల్, మాట్ల యశ్వంత్ 11 సంవత్సరాల విభాగంలో కటాస్ లో బ్రాంజ్ మెడల్, ములుగూరి యశ్వంత్ 13 సంవత్సరాల విభాగంలో కటాస్ గోల్డ్ మెడల్, టీ. సాయి తేజ 12 సంవత్సరాల విభాగంలో కటాస్‌లో సిల్వర్ మెడల్ సాధించారు. గెలుపొందిన తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బి. కుమారస్వామి, తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షులు అంబాల ప్రభాకర్, ఇంద్రనగర్ సర్పంచ్ కోడిగుటి శారద ప్రవీణ్, గురుకుల పాఠశాల పిఈటి సుమన్, రాజేందర్, జాతీయ కరాటే పోటీలలో పాల్గొని బహుమతులు సాధించిన విద్యార్థులను కరాటే మాస్టర్ ఎస్‌కె జలీల్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు చందుర్తిలో వికసిత్ భారత్ సంకల్ప్ కార్యక్రమం

**చందుర్తి, ప్రభాతవార్త.**

చందుర్తి మండల కేంద్రంలో సోమవారం ఉదయం 9గంటలకు రైతు వేదిక వద్ద వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చందుర్తి గ్రామ సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన పెంపొందించడం, పథకాలు అర్హులకు అందేలా చూడటానికి రూపొందించిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సర్పంచ్ కోరారు.

# అంబేద్కర్ గ్రామ యువజన సంఘం అధ్యక్షుడిగా సురేష్

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షునిగా దరిపల్లి సురేష్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గుండేటి సుధాకర్ ఆదివారం తెలిపారు. సుధాకర్ తో సభ్యులకు ఎన్నిక పట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి, నేతలు తిరుమలేష్, మహేష్, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న నిజామాబాద్ ఎంపి ధర్మపురి అరవింద్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :**

పద్మశాలి సంఘ అధ్యక్షులు ఆకుబత్తిని శ్రీనివాస్,కూతురు ఝాన్సీ-సాయికుమార్‌ల వివాహ వేడుకకు ఎంపి అరవింద్‌తో కలిసి నూతన వధువరులను ఆశీర్వదించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.భోగ శ్రావణి.



హుజూరాబాద్ వార్త



# ఉప్పల్ లో కార్మికుల కోసం ఉచిత వైద్య శిబిరం

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో ఆదివారం తెలంగాణ కార్మిక శాఖ భవన నిర్మాణ కార్మికుల కోసం ఉప్పల్ గ్రామపంచాయతీ ఆవరణలో సిఎస్సీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఉప్పల్ గ్రామంలో భవనాల నిర్మాణం అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికుల కోసం ఈ ఆరోగ్య శిబిరంలో 50 రకాల పరీక్షలు నిర్వహిస్తున్నామని వైద్యులు తెలిపారు. లేబర్ కార్డు కలిగిన వారు లేబర్ కార్డు లేదా ఆధార్ వెంట తీసుకురావాలని సూచించారు. వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికుల కోసం నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పలు గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. కార్మికులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తుమన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి భవన నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులు కూలీ పని, తాపీ మేస్త్రీ, ప్లంబర్, కార్పెంటర్, పెయింటర్, వివిధ వర్క్ షాపులలో స్వయంకర్తగా పనిచేస్తున్న, కార్మికులకు వైద్య పరీక్షలు చేయడం జరిగిందని వైద్యులు తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని ఉప్పల్ గ్రామపంచాయతీ ఆవరణలో ఉదయం 10.30 నుండి సాయంత్రం ఏడు గంటల వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పాలకవర్గం, లేబర్ కార్డు కలిగి ఉన్న కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# టిపిపిఆర్పీఏ ఆధ్వర్యంలో ఘనంగా పెన్షనర్ల దినోత్సవం

**జమ్మికుంట, ప్రభాత వార్త:**



ఆదివారం టిపిపిఆర్పీఏ జమ్మికుంట యూనిట్ పరిధిలో పెన్షనర్స్ డే సందర్భంగా చాణక్య డిగ్రీ, పిజి కళాశాల జమ్మికుంట నందు అధ్యక్షులు గరిగ చంద్రయ్య అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చందుపట్ల జనార్ధన్ జిల్లా అధ్యక్షులు హజరైన్నారు. వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం సిపిఎస్ విధానాన్ని రద్దు చేస్తూ పాత పద్ధతిలో పెన్షన్ ఇచ్చుటకు సమ్మతిని తెలిపినందుకు రావాల్సిన మూడే డిఏలను మంజూరు చేస్తామని, పిఆర్‌సిని కూడా అమలు చేస్తామని హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సమావేశంలో 70 సంవత్సరములు పెన్షనర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కట్ట నాగభూషణాచారి తో పాటు చొల్లేటి మల్లారెడ్డి, సుధాకర్, సారభద్ర స్వామి, గంగయ్య, బుచ్చిరాజం, సత్యనారాయణ, హసన్, లక్ష్మయ్య, రామచంద్రం, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బ్రతుకు ఇంతే అనుకుంటే నరకం...బ్రతుకు ఎంతో అనుకుంటే స్వర్గం

**- బిఎస్‌పి అసెంబ్లీ ఇన్‌ఛార్జి దాసరి ఉష**

పెద్దపల్లి, ప్రభాతవార్త.




జీవితం జీవించడానికేనని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని బహుజన్ సమాజ్ పార్టీ అసెంబ్లీ ఇన్‌ఛార్జి పెద్దపల్లి దాసరి ఉష పేర్కొన్నారు. ఆదివారం నాడు జిల్లా కేంద్రంలోని శాం తి నగర్‌లో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శాంతి నగర్‌లో ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో సంస్థ ప్రతినిధి వెంగంటి శుభ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆత్మహత్యలపై జరిగిన అవగాహన సదస్సులో ఉష ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్ సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల, సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకు ఎవరూ లేరనే అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకుపోయినప్పుడు ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తూ బయట పడతారని తెలిపారు. ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ గత పది సంవత్సరాలుగా ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటి వరకు 28 మందిని కాపాడటం అభినందనీయమని తెలిపారు. అనంతరం పాల్గొన్న వారిచే ఎన్ని కష్టాలు వచ్చిన ఎదురిస్తామని, ఆత్మహత్యలు చేసుకోబోమని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, వినయ్, ప్రణవ్, వశిష్ట తదితరులున్నారు.

# సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు యథావిధిగా నిర్వహించాలి

**- ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య**

గోదావరిఖని, ప్రభాతవార్త.




సింగరేణిలో కేంద్ర కార్మిక శాఖ షెడ్యూల్ ప్రకారం గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాల్సిందేనని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్యలు ఉద్ఘాటించారు. ఆదివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో జరిగిన ఎఐటియుసి ఆర్జీ 1 బ్రాంచి ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఎన్నికలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మళ్లీ కోర్టులో కేసు వేయడం వెనుక ఐఎన్‌టియుసి హస్తముందని, వెంటనే కేసును వాపసు తీసుకొని, ఎన్నికలు జరిగే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నాలుగేళ్ల క్రితమే జరగాల్సిన సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు వాయిదాల మీద వాయిదాలు, ఇటు టిబిజికెఎస్, యాజమాన్యం, అటు ప్రభుత్వం కలగలిసి వారి యొక్క అనుబంధ సంఘానికి లబ్ధి చేకూర్చే విధంగా, పైరవీకారుల పాయిదా కోసం ఎన్నికలు నిర్వహించకుండా కుట్రలు చేశారని ఆరోపించారు. ఈ నెల 27న జరిగే గుర్తింపు ఎన్నికల్లో అధికారం కోసం ప్రాకులాడే యూనియన్లు, సర్కారు సంఘాలకు చెంప పెట్టుగా ఓటరు తీర్పు ద్వారా ఎఐటియుసిని గెలిపించాలని, తద్వారా కార్మిక వర్గందే విజయమని చాటి చెప్పాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు మడ్డి ఎల్లాగౌడ్, కె.స్వామి, ఆరెల్లి పోశం, సంకే అశోక్, రంగు శ్రీనివాస్, ఎస్.వెంకట రెడ్డి, కన్నం లక్ష్మీనారాయణ, మానాల శ్రీనివాస్, పర్లపల్లి రామస్వామి, పి.నాగేందర్, ఎం.సంపత్, బండి మల్లేశం, సయ్యద సోహెల్, ఏలేశ్వరం సత్యనారాయణ, జె.దేవయ్య, సిద్ధమల్ల రాజు, గొడిశెట నరేష్, ఎజ్జ రాజయ్య, తాళ్లపల్లి మల్లయ్య, ఎం.ఎ.గౌస్, శనిగల శ్రీనివాస్, తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులున్నారు.

## మంత్రి శ్రీధర్‌బాబుకు ఘన స్వాగతం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గెలుపొంది రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి తొలిసారిగా మంథనికి వచ్చిన సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుం విజయ రమణా రావు ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని శాస్త్రి నగర్, ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున మంత్రి శ్రీధర్‌బాబుకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఆలయంలో అర్చకులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. అక్కడి నుంచి బైక్ ర్యాలీ రాజీవ్ రహదారి గుండా చేపట్టి పెద్దపల్లికి తరలి వెళ్లారు. ఈకార్యక్రమంలో జడ్పిటిసి మినుపాల స్వరూప రాణి ప్రకాష్ రావు, మాజీ సర్పంచ్ అంతటి అన్నయ్య గౌడ్, నాయకులు సాయిరి మహేందర్, పన్నాల రాములు, చిలుక సతీష్, వేగోళం అబ్బయ్య, కుమార్ కిషోర్, ధన్నాయక్ దామోదర్ రావు, వివిధ మండలాల నుంచి వచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. పోలీసుల ఆధ్వర్యంలో గట్టి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో ఘనంగా పెన్షనర్స్ డే నిర్వహణ

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎడమల హనుమంత రెడ్డి ఆధ్వర్యంలో పెన్షనర్స్ డేను ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో దాదాపు 30 నుంచి 35 సంవత్సరాల కాలం సేవలు అందించి ఉద్యోగ విరమణ పొందిన తరువాత మలిదశ కాలంలో వారి యొక్క శేష జీవితం కొనసాగించడానికి డిఎస్ నకార అనే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి 1967 నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై అలుపెరగని పోరాటం చేసి 17 డిసెంబర్ 1982వ సంవత్సరంలో ఐదుగురు సభ్యుల సుప్రీం కోర్టు ధర్మాసనం ఉద్యోగులకు పెన్షన్ అనేది ఒక హక్కు, దీనిని ఏ ప్రభుత్వం కూడా నిలుపుదల చేసే అధికారం లేదు కావునా ఉద్యోగులందరూ కూడా పెన్షన్‌కు అర్హులే అని తీర్పును వెలువరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు రాపల్లి ఆనందం, భూపతి, గట్టుపల్లి రాజయ్య, గట్టుపల్లి నారాయణ, రామచంద్రం, భూపతి, క్యారం భూమయ్య తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త



## డిగ్రీ ఫలితాలలో గాయత్రి విద్యార్థిని ప్రతిభ

పెద్దపల్లి, ప్రభాతవార్త.




శుక్రవారం శాతవాహన యూనివర్శిటీ విడుదల చేసిన ఐదవ సెమిస్టర్ ఫలితాలలో గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలకు చెందిన బిఎస్‌సి ఎంపిసిఎస్ ఫిఫ్త్ సెమిస్టర్‌లో పూరి చందన ఎస్‌జిపిఎ 9.12 సాధించింది. ఎస్‌జిపిఎ 8.0పైన 82 మంది విద్యార్థులు సాధించారు. కాగా వీరిని కళాశాల అధినేత అల్లంకి శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ జె.రవీందర్, అధ్యాపకులు అభినందించారు.

## ప్రభుత్వ పరంగా నేరెళ్ల బాధితులకు న్యాయం జరిగేలా చూస్తా

**- ప్రభుత విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం నేరెళ్ల గ్రామంలో నేరెళ్ల ఘటన బాధితులను ఆదివారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కలిశారు. ఈ మేరకు ఆయన నిన్నటి రోజు అసెంబ్లీలో నేరెళ్ల ఘటనకు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారని బాధితులకు వివరించారు. ఈ సందర్భంగా ఆది మాట్లాడుతూ నేరెళ్ల సంఘటన బాధితులకు అండగా ఉండి ప్రభుత్వ పరంగా న్యాయం జరిగేలా చూస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు. అంతకు ముందు గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేకే మహేందర్ రెడ్డి, జిల్లా, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

## రాజన్నను దర్శించుకున్న హైదరాబాద్ కలెక్టర్

వేములవాడ, ప్రభాతవార్త.




వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఆదివారం కలెక్టర్ అనుదీప్ దురుశెట్టి కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకొని, గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దర్శనానంతరం నాగిరెడ్డి మండపంలో అర్చకులు ఆశీర్వచనం అందించి, స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు, సిబ్బంది ఉన్నారు.

# ప్రజలను ఆకర్షిస్తున్న బిఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో

**- మున్సిపల్ కౌన్సిల్ ఫోరం జిల్లా చైర్మెన్, వార్డు కౌన్సిలర్ వడ్లూరి గంగరాజు**

చొప్పదండి ప్రభాతవార్త:

మున్సిపల్ పరిధిలోని 6వ వార్డులో బుధవారం స్థానిక వార్డు కౌన్సిలర్ మున్సిపల్ కౌన్సిల్ ఫోరం కరీంనగర్ జిల్లా చైర్మెన్ వడ్లూరి గంగరాజు ఆద్వర్యంలో బుధవారం శాంతినగర్‌లోని వినాయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సార్వత్రిక ఎన్నికల ప్రచారాన్ని గుర్రం సత్యనారాయణ ను మొట్టమొదటగా కారు గుర్తుకు ఓటేయాలని అభ్యర్థించి వార్డులోని గడపగడపకు బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరిస్తూ బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటువేసి చొప్పదండి నియోజక వర్గ శాసనసభ్యులుగా సుంకె రవిశంకర్‌ను రెండోసారి, మూడోసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి నియోజకవర్గ మరింత అభివృద్ధికి తోడ్పడాలని ప్రజలను కాంక్షించారు. అనంతరం కౌన్సిలర్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అదినేత సిఎం కెసిఆర్ ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టో ప్రజల సంక్షేమానికి ఎంతగానో దోహదపడుతుందని తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా శరవేగంగా కారుజోరు దూసుకెళ్తుందని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్‌ను మరోసారి ఆశీర్వదించి ఆదరించాలని వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ప్రాదేశిక సభ్యులు వడ్లూరి శోభన్‌బాబు, వార్డు అద్యక్షులు వడ్లూరి వెంకటస్వామి, తూర్పువాడ రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యాక్షులు, వార్డు ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాక్షులు కొక్కుల శ్రీనివాస్, బుర్ర శ్రీకాంత్, యువజన విభాగం అద్యక్షులు వడ్లూరి జానీ, ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షులు వడ్లూరి శ్రీనివాస్, నాగయ్య, కోదాటి రాజయ్య, వడ్లూరి అఖిల్, రాహుల్, కల్లెపల్లి హరీష్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్వో కార్యాలయంలో నామినేషన్ స్వీకరణకు పకడ్బంది ఏర్పాట్లు చేయాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్**



**పమేలా సత్పతి**

చొప్పదండి ప్రభాతవార్త: అసెంబ్లి ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఈనెల 3 తేది నుండి ప్రారంభం కానున్న దృష్ట్యా ఆర్వో కార్యాలయంలో పకడ్బంది ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పత్తి అన్నారు. బుధవారం చొప్ప దండి నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కార్యాలయం, ఆర్నకొండ వద్ద ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ చెక్‌పోసులను ఆర్వో (ఎసిఎల్బి)తో కలిసి పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ నెల 3వ తేది నుండి అసెంబ్లి ఎన్నికల కొరకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన నాటి నుండి ముగిసే వరకు ఆర్వో కార్యాలయం వద్ద 100 మీటర్ల వరకు మార్కింగ్ చేయాలని, నామినేషన్ వేయడానికి ఆర్వో కార్యాలయంలోనికి అభ్యర్థితో కలిసి ఐదుగురిని మాత్రమేలోనికి అనుమతించాలని తెలిపారు. కార్యాలయంలో నామినేషన్ పేపర్ అందించడానికి ఓటు వివరాలను గూర్చి తెల్సుకోవడానికి ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని అభ్యర్థులను సమర్పించిన నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా ముందే పరిశీలించుకోవాలని అన్నారు. నామినేషన్ ప్రక్రియ మొత్తం రికార్డు చేయాలని తెలిపారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ద్వారా జరిగే ధరణి రిజిస్ట్రేషన్ గురించి అడిగితెల్సుకున్నారు. నియోజకవర్గంలోని అర్నకొండ శివారులో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టును పరిశీలించారు. చెక్‌పోస్టులో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు, చెకింగ్ విధానం, పట్టుబడిన తర్వాత చెపట్టే చర్యలను గురించి వాకబు చేశారు. అనంతరం చెక్‌పోస్టులో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఆర్వో ప్రఫుల్ దేశాయ్, తహసీల్దార్ జక్కని నరేందర్, సిఐ రవీందర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# దేశంలోనే అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న ఏకైక సిఎం కెసిఆర్

## - రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



దేశంలోనే అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న ఏకైక సిఎం కెసిఆర్ అని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. బుధవారం రాత్రి గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి మద్దతుగా చేపట్టిన ర్యాలీలో రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, రామగుండం బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి నాందాసు లక్ష్మణ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల అభివృద్ధి కోసం సంపన్నవర్గాల తరహాలో దళితుల జీవితాల్లో వెలుగులు నిండాలని గొప్ప ఆలోచన చేసిన దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పది లక్షల రూపాయల నగదు బదిలీ పథకాన్ని దిత బంధును ప్రవేశ పెట్టి దళితుల అభ్యున్నతికి కృషి చేస్తుందని సిఎం కెసిఆర్ అని అన్నారు. రామగుండం నియోజక వర్గంలో దళిత బహుజనులు అందరూ ఒక తాటిపైకి వచ్చి మంచి చేసే ప్రభుత్వానికి మంచి చేసిన నాయకున్ని దీవించాలని, సిఎం కెసిఆర్ రుణం తీర్చుకోవాలని, నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం దళిత సంఘాల జాయింట్ కమిటీ అధ్యక్షులు మైస రాజేష్, బొంకూరి మధు, కొంకటి లక్ష్మణ్, న్యాతరి రాయమల్లు, మంథని లింగయ్య, కాంపల్లి సతీష్, బూడిద మహేందర్, దుబాసి బొందయ్య, ఆర్నకొండ వెంకటేశ్వర్లు, వడ్డెపల్లి శంకర్, రాసపల్లి రవి కుమార్, కల్వల రాజేష్, గద్దల శశిభూషణ్, శనిగరపు రామస్వామి, పెగడపల్లి నారాయణ, కో ఆప్షన్ సభ్యులు చెరుకు బుచ్చిరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు మాదాసు రామ్మూర్తి, జాహిద్ పాషా, నారాయణదాసు మారుతి తదితరులున్నారు.

# రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేందుకు రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలను అనుసరిస్తూ నామినేషన్ల స్వీకరించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్‌లు జె.అరుణె, శ్యాం ప్రసాద్ లాల్‌లతో కలిసి రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో నామినేషన్ ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ కాన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ నవంబర్ 3న విడుదలవుతుందని, నవంబర్ 3 నుంచి రిటర్నింగ్ అధికారుల కార్యాలయంలో ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఈ సందర్భంగా నామినేషన్‌ల ప్రక్రియ సజావుగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో రిటర్నింగ్ అధికారులు మధుమోహన్, హనుమ నాయక్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు, కలెక్టరేట్ సి సెక్షన్ పర్యవేక్షకులు ప్రకాష్, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ తదితరులున్నారు.

# చొప్పదండి వార్త



# బిఆర్ఎస్ అభ్యర్థి సుంకే రవిశంకర్‌కు ట్రస్మా సంపూర్ణ మద్దతు

చొప్పదండి ప్రభాతవార్త:



భారత రాష్ట్ర సమితి చొప్పదండి అసెంబ్లి అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు ట్రస్మా సంపూర్ణ మద్దతును తెలుపుతుందని ట్రస్మా రాష్ట్ర శాఖ అద్యక్షులు యాదగిరి శేఖర్రావు అన్నారు. ఈ మేరకు చొప్పదండి ట్రస్మా మండలశాఖ అద్వర్యంలో నిర్వహించిన ట్రస్మా ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అథితిగా పాల్గోని మాట్లాడారు. కెసిఆర్ ప్రభుత్వం బడ్జెట్ పాఠశాలలకు చేయూతను అందించిందని తమ సంఘం కృషి చేయాలని సూచించారు. ఆయన ఎమ్మెల్యే కాకముందు తమ ట్రస్మా సోదరుడని అన్నారు. 30 వసంతాలు విద్యారంగంలో సుదర్ఘ సేవలను అందించి గతంలో ఎమ్మెల్యేగా రవిశంకర్ గెలిచి చొప్పదండి నియోజకవర్గంను అభివృద్ధి చేశారని అన్నారు. మళ్లీ చొప్పదండి ఎమ్మెల్యేగా రవిశంకర్ ను గెలిపించుకునే బాద్యత మన ట్రస్మాపై కూడా ఉందని అన్నారు. అనంతరం కెప్టెన్ మధుసుదన్ రెడ్డి ఉపాధ్యాయులకు అవగాహాన కల్పించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి రామడుగు గంగాధర, బోయినిపల్లి, కొడిమ్యాల, మల్యాల తదితరమండలాల ట్రస్మా బాద్యులు కరస్పాండెంట్లు పాల్గోన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతోనే తెలంగాణ అభివృద్ధి సాద్యం

**- చొప్పదండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం**

రామడుగు ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమని చొప్పదండి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యం అన్నారు. గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా కోరుటపల్లి లక్ష్మిపూర్ గ్రామాల నుండి సుమారు 300 మంది యువకులు పెద్దలు మేడిపల్లి సత్యం ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయినప్పటికి నిరాశ చెందకుండా నియోజకవర్గ ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి పోరాటం చేశానన్నారు. తనకు ఒకసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రంలో అగ్రగామిగా నిలుపుతానని ఇందుకోసం ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఏకకాలంలో రుణమాఫీతోపాటు మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ హామీలను ప్రణాళిక బద్దంగా అమలు చేస్తామని, ఇందులో ఎలాంటి సందేహాలు లేవని హామీ ఇచ్చారు. బిజేపి, బిఆర్ఎస్ నేతల మాటలు నమ్మితే సామాన్యుడు బారం మోయలేనంతగా తెలంగాణ రాష్ట్రం అప్పుల కుప్పగా తయారవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ పంజాల శ్రీనివాస్ గౌడ్, పులి ఆంజనేయులు, కొల రమేష్, ముత్యం శంకర్, ఎల్లయ్య, కాడే శంకర్, నర్సింగం, రాములుగౌడ్, కట్ల శంకర్, లక్ష్మణ్, బాపిరాజు, తోట రవి, దిలిప్, ఆసిఫ్, తదితరులు పాల్గోన్నారు.

# 19న కట్టంగూర్‌లో శివస్వాముల మండలపూజ

### ఎమ్మెల్యే వీరేశాన్ని ఆహ్వానించిన ఆలయ కమిటీ

*కట్టంగూర్, డిసెంబర్ 17,ప్రభాతవార్త*

మండల కేంద్రమైన కట్టంగూర్‌లో ఈనెల 19వతేదీ మంగళవారం రోజున శ్రీఉమా నాగలింగేశ్వరశివాంజనేయస్వామి దేవస్థానంలో శివస్వాముల మండల పూజా మహోత్సవానికి ఆలయ కమిటీ వారు సిద్ధం చేశారు.ప్రతి ఏటా నిర్వహించే మాదిరిగానే ఈ ఏడాది కూడా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈమేరకు ఆదివారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశాన్ని ఆలయ కమిటీ వారు కలిసి 19న జరిగే శివస్వాముల మండల పూజా మహోత్సవానికి రావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు యర్కల శ్రీనివాస్‌గురుస్వామి మాట్లాడుతూ శివ స్వాముల మండల పూజా మహోత్సవానికి మాలధారణ భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారి సేవకు పాత్రులు కావాలని కోరారు. ఆలయ పూజారి పెండ్యాల శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున భక్తులు హాజరుకావాలని కోరారు. ఎమ్మెల్యే వీరేశానికి ఆహ్వానాన్ని అందజేసిన కార్యక్రమంలో మాజీ జడ్పీటీసి,ఎంపిటీసి2 మాద యాదగిరి, మిట్టపల్లి బాలనర్సయ్య ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్‌పార్టీ నాయకులు



మిట్టపల్లి శివశంకర్,ఆలయ కమిటీ అధ్యక్షులు,ఎరుకల శ్రీనివాస్ గురుస్వామి, గుండు ఉపేందర్‌స్వామి, పల్లా రాజుగౌడ్ స్వామి, చింతల బాల నర్సింహస్వామి, పల్స సైదులుగౌడ్, ఊట్కూరు సైదులు స్వామి, మైనం సైదులు స్వామి, నడిగోటి యాదయ్యస్వామి, పోలగోని శంకర్‌గౌడ్‌స్వామి, గద్దం విజయ స్వామి, చిత్రం వీరస్వామి, ఎర్ర ప్రసాద్ స్వామిపాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి

### ...క్షయవాధి నిపుణులు డాక్టర్ కళ్యాణ చక్రవర్తి

*చండూరు,17డిసెంబర్,ప్రభాతవార్త:*

చలికాలంలో చల్లనివాతావరణంతోపాటు జబ్బులు బొంది ఉంటాని ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా క్షయవాధి నిపుణులు డాక్టర్ కళ్యాణ చక్రవర్తి అన్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు,గర్భిణీలు, బాలింతలు చలికాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని, దీంతో శ్వాసకోశ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చలికాలంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు పాటించాలని,ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు , అస్తమా రోగులు చల్లగాలిలో మంచుపట్టిన సమయంలో బయటకు తిరగవద్దని, అంతేకాకుండా ఏసి,కూలర్ వాడవద్దని తెలిపారు. తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉండాలని, జ్వరం ,ఫ్లూ వంటివి



వచ్చినప్పుడు అశ్రద్ధ చేయకుండా సమీపంలోని వైద్యులను సంప్రదించాలని ,వారి సూచనలను పాటించాలని కోరారు. చలికాలంలో కాచి చల్లార్చిన నీరు, వేడి ఆహారం తీసుకోవాలని , పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి చలి ప్రభావం ఎక్కువగా ఉంటుందని, బిపి, షుగర్, స్థూలకాయం,పక్షవాతం తదితర జబ్బులు ఉన్నవారు చాలా జాగ్రత్తగా ఉండా లన్నారు. వాతావరణ పరిస్థితులకు తగట్టుగా తగిన జాగ్రత్తలు తీసు కుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు.

# పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి పల్‌రెడ్డి పౌండేషన్ కృషి

*హాలియా, ప్రభాతవార్త. డిసెంబర్ 17:*

గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి పల్‌రెడ్డి పౌండేషన్ కృషి చేస్తుందని పౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ పల్‌రెడ్డి నర్సింహారెడ్డి అన్నారు. ఆదివారం హాలియాలో పల్‌టెక్, పల్‌రెడ్డి పౌండేషన్ అధ్వర్యంలో డిసెంబర్ నెల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఉచిత విద్యను అందించడంతో పాటు వారి యొక్క విద్యాభివృద్ధికి నోట్‌బుక్స్, లాబలేస్ పుస్తకాలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఈవిద్యా సంవత్సరం మొదటి నుంచి విద్యార్థుల ప్రగతిని చర్చించి అభ్యాసకులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈనెలలో జరిగిన తెలుగు పరీక్ష ఫలితాలపై సమీక్ష జరిపి విద్యార్థుల యొక్క విద్యా విలువలు పెంచడం కోసం ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్స్ పి.రమేష్‌రెడ్డి, పి.సునీత, ఎండి రిజ్వాన్‌బాబా,




మేదరి శేఖర్, టి.నర్సింహా, అంజి, వివిధ మండలాల అభ్యాసకులు తదితరులు పాల్గొన్నారు.


## ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసిన నాయకులు

చిట్యాల, డిసెంబర్ 17, ప్రభాతవార్త: చిట్యాల మున్సిపాలిటీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు హైదరాబాద్‌లో నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిశారు. ఎమ్మెల్యే గెలిచిన తర్వాత మొదటిసారి కలిసి పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం జిల్లా కన్వీనర్ బోడ స్వామి, మారగోని ఆంజనేయులు, బోడ శ్రీనివాస్, మేడి నరేష్, కుక్కల మోహన్, దాసరి వెంకన్న, గంగారపు గణేష్, కొసనం అశోక్ తదితరులు ఉన్నారు.



## అయ్యప్ప మహాపడి పూజ మహోత్సవం

*గుర్రంపోడ్, డిసెంబర్ 17,ప్రభాతవార్త:*



మండల పరిధిలో గల పాల్వాయి గ్రామంలో శ్రీబాలెం జైహింద్ రెడ్డి కుమారుడు రవీందర్‌రెడ్డి అయ్యప్ప మహాపడి పూజను నూతన గృహంలో పూజ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఇట్టి పడిపూజ కార్యక్రమం గ్రామ పురోహితులు సత్యనారాయణ శర్మ మరియు హైదరాబాద్ నుంచి వచ్చిన మణికంఠ సన్నిధానం గురుస్వామి పసునూరి వంశీ కశ్యప్ ఆధ్వర్యంలో అయ్యప్ప పల్లకి సేవ జరిగింది. ఇట్టి కార్యక్రమానికి హైదరాబాద్ మణికంఠ భజన బృందము వినోద్ స్వామిచేత భజన నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి వందల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## బాలునాయక్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

*డిండి, డిసెంబర్ 17, ప్రభాతవార్త*



వెనకబడ్డ గిరిజన ప్రాంతం అయినా దేవరకొండలో లంబాడీ తల్లులు పుట్టిన పిల్లలకు సాధలేక ఆడ పిల్లలను అమ్ముకున్న ఘటనలు ఎన్నో జరిగాయని, అలాంటి ప్రాంతం నుంచి ఎంపికైన గిరిజన బిడ్డ నేనావత్ బాలు నాయక్‌కు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని లంబాడీల ఐక్య వేదిక దేవరకొండ నియోజకవర్గం కో ఆర్డినేటర్ బాలకృష్ణ నాయక్,లంబాడీల ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి జరుపుల లక్ష్మీతిరుపతినాయక్ డిమాండ్ చేశారు. ఈమేరకు ఆదివారం వారు డిండిలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేవరకొండ ప్రాంతంలో యువతీ యువకులు దాదాపుగా లక్ష పదివేల మంది నిరుద్యోగులు వున్నారని, వారు హైదరాబాద్ వంటి నగరాలకు వలస వెళ్లి ఆటోలు నడుపుతూ డ్రైవర్లుగా, సెక్యూరిటీ గార్డులుగా బతుకు జీవనాన్ని గడుపుతూ కాలం వెళ్ళదిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి ప్రాంతం నుంచి ఎంపికైన నేనావత్ బాలునాయక్ రాష్ట్రమంత్రి వర్గంలో చోటు కల్పించి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో జిల్లా ఇన్‌చార్జి కొర్ర నాగరాజునాయక్, చందంపేట మండల కోఆర్డినేటర్ శుభాష్‌నాయక్, కేతావత్ శేఖర్,అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో విద్యార్థులకు బెల్టుల ప్రధానం


*చండూరు,17డిసెంబర్,ప్రభాతవార్త:*



స్థానిక జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల ఆవరణలో ఆదివారం తైక్వాండో బెల్టు టెస్టుల ప్రధానం కార్యక్రమం నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్టులను ప్రధానం చేశారు. చీఫ్ ఎగ్జామినర్‌గా జిల్లా తైక్వాండో అధ్యక్షులు నాగిళ్ల రమేష్, ప్రధాన కార్యదర్శి చింత అనిల్‌కుమార్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు.ముఖ్యఅతిథిలుగా హాజరైన మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్‌యాదవ్, కౌన్సిలర్ కోడి వెంకన్న, ఆర్‌ఎంపిల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు , చండూరు మున్సిపాలిటీ వాకర్స్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ నాగిళ్ల నరసింహ, మండల కాంగ్రెస్ నాయకులు ఐతరాజు మల్లేష్ విద్యార్థులకు బెల్టులను ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు జాతీయస్థాయి పోటీలలో గెలిచి తల్లిదండ్రులకు ,సొంత ఊరుకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని కోరారు.ఎల్లో బెల్టు పొందిన విద్యార్థులు గౌతమ్‌తేజ్, పద్మభూషణ్,సాత్విక్, రెడ్‌బెల్టు సీజన్ వెంకటసాయి, గౌతమ్, రేయాన్, రెడ్‌వన్ అన్వి,సహస్ర,వర్షిత్‌రెడ్డిలు పొందగా,బ్లూబెల్ట్ మణికంఠ, అభినవ్, వర్షిని, మేఘన, రోహిత్‌రెడ్డిలు పొందారు.

## వివాహమహోత్సవంలో పాల్గొన్న జెడ్పీటిసి

*నాంపల్లి,17డిసెంబర్,ప్రభాతవార్త:*



నాంపల్లి మండల కేంద్రంలోని నక్క సునంద ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన బిరుదోజు యాదమ్మ-రవీంద్రచారి కూతురు పూజ వివాహ మహోత్సవం కార్యక్రమంలో నాంపల్లి జెడ్పీటిసి ఏవి రెడ్డి, వైస్ ఎంపిపి పానగంటి రజిత వెంకన్న గౌడ్‌లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వ దించారు. వారి వెంట త్రివేణి సంగమం చైర్మన్ వివిధ శేఖర్, కస్తూరి గోవర్ధన్, యాదయ్య, చత్రపతి, కామిశెట్టి శివ, శంకర్,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వంలో విద్యకు పెద్దపీట వేశాం

## ఉద్యోగుల వేతనాలు పెంచాం
## రిటైర్డ్ ఉద్యోగుల పింఛన్లు పెంచాం
## జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్



*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

గత ప్రభుత్వంలో ఉద్యోగుల వేతనాలతో పాటు రిటైర్డ్ ఉద్యోగుల ఫించన్లు పెంచామని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా వారి ఆధ్వర్యంలో ఆదివారం జగిత్యాల క్లబ్‌లో జాతీయ పెన్షనర్స్ డే కార్యక్రమంలో పాల్గొని,70 సంవత్సరాలు పూర్తయిన పెన్షనర్స్‌ను సన్మానించి,సన్మాన పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అనంతరం ఎమ్మెల్యేను సన్మానించిన విశ్రాంత ఉద్యోగులు.ఎమ్మెల్యే మాట్లాడుతూ పెన్షనర్స్ భవనంలో ఆడిటోరియం నిర్మాణానికి 5 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది.దేశంలో ఎక్కడా లేని విధంగా కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక మొత్తంలో పెన్షన్‌లు ఇచ్చాం.దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వ ఉద్యోగులకు గౌరవ మొత్తంలో అధిక జీతాలు.జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ రోగుల కోసం పాలియేటివ్ కేర్ యూనిట్‌ను ఏర్పాటు చేసుకున్నాం.స్వయంగా ఇంటికి వెళ్లి సేవలు సైతం అందిస్తారు.1000 పైగా గురుకులాలు ఏర్పాటు ద్వారా పేద మధ్య తరగతి పిల్లలకు నాణ్యమైన విద్యా,వసతి సౌకర్యాలు.వైద్యపరంగా ఏ అవసరం ఉన్న అందరికీ పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంటానని,కంటి వైద్యం సైతం అందిస్తానని అన్నారు.కెసిఆర్ జగిత్యాల జిల్లాకు మెడికల్ కాలేజి కేటాయించడం ద్వారా పేదలకు నాణ్యమైన వైద్యం అందుబాటులోకి వస్తుంది.నేడు జగిత్యాల జిల్లా మెడికల్ హబ్‌గా తయారయింది.600 పడకల ఆసుపత్రి రానుంది.సంక్షేమం,అభివృద్ధి లక్ష్యంగా కెసిఆర్ పనిచేసి తెలంగాణను దేశంలోనే అగ్రభాగాన నిలిపారు.దేశంలో ఎక్కడా లేని విధంగా ఆరు అడుగులు మేర భూగర్భ జలాలు పెరిగింది తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే.సమీకృత కలెక్టరేట్ కార్యాలయం ద్వారా 50 రకాల జిల్లా కార్యాలయాలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరిగింది.తద్వారా ప్రజలకు,ఉద్యోగులకు పరిపాలన సౌలభ్యం కలిగింది.నిత్యం కరీంనగర్ వెళ్లే బాధతీరింది.తెలంగాణ ఏర్పడ్డ తర్వాత జగిత్యాల నియోజకవర్గంలో 5 జూనియర్ కళాశాలలు,ఒక మహిళ డిగ్రీ రెసిడెన్షియల్ కళాశాల ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.రైతులకు మహిళలకు ,విద్యార్థులక ు,ఉద్యోగులకు,జర్నలిస్టులకు ఇలా అన్ని వర్గాల వారి అభ్యున్నతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కెసిఆర్ కృషి చేశారు.ప్రశ్నించే గొంతుక అని చెప్పే నాయకులు,ఆరు గ్యారంటీలు అని చెప్పుకునే నాయకులు సత్వర హామీల అమలుకు కృషి చేయాలని అన్నారు.డిఎ,ఏరియర్స్,పిఆర్‌సి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని,పెన్షనర్స్‌లకు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు గంగరాజం,ప్రధాన కార్యదర్శి కరబుజ రవీంధర్,కౌన్సిలర్‌లు ముస్కు నారాయణరెడ్డి,కౌన్సిలర్ పాంబోల రామ్‌కుమార్,నాయకులు యూత్ అధ్యక్షులు కత్రోజ్‌గిరి,చేని అనిల్,నూర్ బాషా,అధ్యక్షులు అజ్జుభాయ్,సుంకె మహేష్,పవన్,చిట్ల మనోహర్,మహేష్,యూనిట్ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు,విశ్రాంత ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యాలయం ప్రారంభం

*కొండమల్లేపల్లి 17 ప్రభాతవార్త*



మండల కేంద్రంలో గల హైదరాబాద్ రోడ్డులోని ఎస్వీ కాంప్లెక్స్‌లో ఆదివారం అస్తిత్వ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతుల శ్రేయస్సు కోసం నూతన వ్యవసాయ పద్దతులను నూతన వ్యవసాయ యంత్రాలను పంటల దిగుబడిని ప్రోత్సహించే విధంగా దేశ ప్రధానమంత్రి పిలుపు మేరకు 10,000 ఫార్మా ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ద్వారా చేయూతనందించుటకు అస్తిత్వ ఫౌండేషన్ చైర్మెన్ పంకజ్మల్ ఆధ్వర్యంలో కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఈ సంస్థ ద్వారా ఆధునిక వ్యవసాయ పరికరాలను ఉపయోగించి మెరుగైన దిగుబడులు సాధించి పంటల నుండి ప్రాసెసింగ్ విధానం ద్వారా ఉపాధి అవకాశాలు మరియు స్త్రీ స్వావలంబనకు కృషి చేస్తూ గ్రామీణ ఆర్థిక ప్రగతికి తోడ్పాటును అందించే ఉద్దేశంతో ఈ ఫౌండేషన్ ద్వారా సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సంస్థ ద్వారా నాఫెడ్ నాబార్డ్, పిఎంఎఫ్ఎం, ఈపిఎం, ఈజిపి మరియు అగ్రి ఇన్ఫ్రా ఫండ్ ముద్ర స్కీం ద్వారా లోన్ సౌకర్యం సొంతంగా ఉపాధి పొందాలని రైతులకు సమృద్ధిగా అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో చిన్న అడిశర్లపల్లి గ్రామ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, ఉప సర్పంచ్ మంగ్యానాయక్, ఎఫ్‌పిఓ బెంబర్ పిల్లి మల్లేష్, వస్త్రం రవి తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం

*కొండమల్లేపల్లి 17 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రమౌళీశ్వర అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప దీక్ష తీసుకున్న స్వాములకు ఆదివారం నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దాత వాస స్పందన శ్రావణ్‌కుమార్ ఎస్పిఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ దేవరకొండ దంపతులు స్వాములకు అన్నదానం చేశారు. అన్నదానంకు సహకరించిన పుణ్య దంపతులను అయ్యప్ప స్వాములు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి గురుస్వామి, గణేష్ స్వామి, శ్రీనివాస్‌రెడ్డి, రెడ్డిమల్ల స్వామి, జనార్ధన్ స్వామి, తోటపల్లి కృష్ణ స్వామి, బోడ అశోక్ స్వామి, బోడ నగేష్ స్వామి, జయశంకర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయానికి విరాళం అందజేసిన బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్

*తిరుమలగిరి సాగర్, డిసెంబరు 17, ప్రభాతవార్త:*

మండలంలోని నేతాపురం గంగమ్మ తల్లి దేవాలయానికి బుసిరెడ్డి పౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి రంగారెడ్డి రూ. 50 వేల విరాళం అందజేశారు. అదివారం తిరుమలగిరి మండలం నేతాపురం గ్రామంలో అ గ్రామ పెద్దల అహ్వానం మేరకు విచ్చేసి నూతన దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం దేవాలయానికి రూ. 50 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలన్నారు. గంగమ్మ తల్లి అశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని అయన కోరారు. కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండల వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి నేతాపురం సర్పంచ్‌లు కుమారి, జనార్థన్‌రెడ్డి, బాసిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్‌లు దుర్గారెడ్డి, గురునాధం, పెద్దబోయిన వెంకటేశ్వర్లు, అంజయ్య, జానపాటి శ్రీను, సైదయ్య, నాగేశ్వర్‌రావు, రవి, నయీంపాషా, నాగెండ్ల కృష్ణారెడ్డి, ముస్తాఫా, కరీం, నరేందర్‌రెడ్డి, యాదయ్య, బ్రహ్మాచారి, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి రూ. 10 వేల అర్థిక సహాయం

*తిరుమలగిరి సాగర్, డిసెంబరు 17, ప్రభాతవార్త:*



తిరుమలగిరి మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన సామాజిక కార్యకర్త, విలేకరి చింతమళ్ల శ్రీనివాస్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా అయన కుటుంబానికి మునగాల శ్రీనివాస్, సింగం నాగేశ్వర్‌రావులచే అంతిమ దహన సంస్కారాల నిమిత్తం పగడాల సైదులుయాదవ్ రూ. 10 వేల అర్థిక సహాయం అందజేశారు. మృతుడి భార్య చింతమళ్ల మల్లమ్మ, కుమారుడు వెంకటయ్య, సుధాకర్‌లకు అర్థిక సహాయం అందేవిధంగా చేశారు. తిరుమలగిరి గ్రామస్థులకు భరోసా కల్పిస్తున్నందుకు గ్రామ ప్రజలు అనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వెంకటయ్య, యల్లయ్య, చిన్న యల్లయ్య, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## శ్రీసాయి స్వాస్త్య వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణ 41వ వార్డులో శ్రీసాయి స్వాస్త్య వెల్‌నెస్ సెంటర్‌ను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్‌కుమార్.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ కప్పల శ్రీకాంత్,ఉటూరి శ్రీకాంత్,రేగొండ సతీష్,గుడికందుల మహేష్,వేణ ుగోపాల్,కౌన్సిలర్‌లు పంబాల రామ్‌కుమార్,శరత్ రావు,కూతురు రాజేష్,చుక్క నవీన్,నాయకులు బద్దం జగన్,కూతురు శేఖర్,లైషెట్టి వెంకన్న,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రేణుక ఎల్లమ్మ భూమిపూజలో పాల్గొన్న బిజెపి నాయకురాలు భోగ శ్రావణి

*జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :*



జగిత్యాల రూరల్ మండల కన్నాపూర్ గ్రామంలో గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రేణుక ఎల్లమ్మ దేవాలయ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.భోగ శ్రావణి.ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి,జనరల్ సెక్రెటరీ భరత్,వంగ మధుకర్,శేఖర్,గౌడ సంఘం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ మోస్ట్ వాంటెడ్ లిస్టులో జగిత్యాల యువకుడు

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



ఆన్ఐఏ లిస్టులో జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన అబ్దుల్ సలీం అనే యువకుడు ఉండడంతో పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియాలో యాక్టివ్‌గా పనిచేస్తున్న జగిత్యాల జిల్లా ఇస్లాంపురకు చెందిన అబ్దుల్ సలీంని మోస్ట్ వాంటెడ్‌గా ప్రకటించిన ఎన్ఐఎ.జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలోని ఓ హోటల్‌లో పనిచేసిన సలీం ఆ హోటల్ యజమాని ఇంటి నంబర్‌పై ఆధార్‌కార్డు కలిగి ఉన్నాడు. హోటల్‌లో పనిచేసిన సలీం తర్వాత ఓ ఫర్నిచర్ దుకాణం పెట్టిన కొద్ది రోజులకు అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. ఇతన్ని ఎన్ఐఎ మోస్ట్ వాంటెడ్‌గా ప్రకటించడంతో జగిత్యాల జిల్లా ప్రజలు ఆందోళనకు గురయ్యారు.

## అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షునిగా విష్ణు

*తిరుమలగిరి 17 ప్రభాతవార్త*

తిరుమలగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షునిగా కందుకూరి విష్ణును ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలి పారు. బాధ్యతతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

# మండల పరిషత్తు సమావేశానికి ముస్తాబైన ఎంపిపి కార్యాలయం

### మంత్రి శ్రీధర్‌బాబుకు ఘనస్వాగతానికి ఏర్పాట్లు

### ఎంపిపి కొండ శంకర్

మంథని - ప్రభాతవార్త



రాష్ట్ర మంత్రి ప్రమాణాస్వీకారం చేసి తొలిసారిగా మంథని మండల పరిషత్తు సర్వసభ్య సమావేశానికి విచ్చేస్తున్న రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రికి ఘన స్వాగతం పలకటానికి ఎంపిపి కొండ శంకర్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు. నేడు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరు కానున్న మంత్రి శ్రీధర్‌బాబు కోసం మండల పరిషత్తు కార్యాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు , గతంలో ఉన్న మాదిరిగా కాకుండా కొత్తగా రంగులు వేయటంతో పాటు సమావేశ మందిరాన్ని అందంగా తీర్చిదిద్దారు. అదేవిధంగా రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు మండల పరిషత్తు సమావేశానికి హాజరు కావటానికి మండల పరిషత్తు కార్యాలయం ఆవరణంలోనికి వచ్చిన వెంటనే వేద పండితులతో పూర్ణ కుంభంతో స్వాగతం పలకటంతో పాటు మంగళ వాయిద్యాలతో సమావేశ మందిరంలోకి తీసుకెళ్లటానికి ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి కొండ శంకర్ మాట్లాడుతూ మంథని మండల పరిషత్తు సర్వసభ్య సమావేశానికి తొలిసారిగా హాజరు అవుతున్న స్తానిక ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబును మండల పరిషత్తులోకి ఆత్మీయంగా ఆహ్వానించటానికి మండల పరిషత్తు సభ్యులు, సర్పంచ్‌లు సిద్దంగా ఉన్నారని ఆయన తెలిపారు. నేడు జరిగే మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో మంత్రి శ్రీధర్‌బాబు ఆత్మీయ సన్మానం కార్యక్రమం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి అధికారులతో పాటు మండల స్థాయి అధికారులు, మండల పరిషత్తు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు హాజరుకావాలని ఆయన కోరారు.

# మంథనిలో తీవ్ర విషాదం

### రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ముల మృతి

మంథని రూరల్ - ప్రభాతవార్త



రోడ్డు ప్రమాదంలో అన్నదమ్ములు మృతిచెందిన సంఘటన మంథని మండలంలో శనివారం రాత్రి జరిగింది. మంథని మండలం లక్కేపూర్ గ్రామశివారులో శనివారం రాత్రి మంథని పట్టణానికి చెందిన తాటి నాగరాజు (43) అతని తమ్ముడు తాటి నవీన్ (35) మంథని నుండి బేగంపేటకు ద్విచక్ర వాహనం పైన వెలుతుండగా లక్కేపూర్ గ్రామ శివారులో మట్టి లోడ్‌తో వెలుతున్న ట్రాక్టర్ ఢీకోనగా అక్కడికక్కడే మృతి చెందారు. కాగా ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్‌ను రోడ్డు పక్కనే వదిలేసి పారిపోయాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యప్తు చేస్తున్నారు. మృతుడు నాగరాజుకు బార్య కూతురు ఉండగా నవీన్‌కు బార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ సంఘటన మంథనిలో విషాదం నింపింది

# భరోసా ఇచ్చి మెరుగైన వైద్యం అందించిన మంత్రి శ్రీధర్‌బాబు

మంథని రూరల్ - ప్రభాతవార్త




మంథని మండలంలోని గుంజపడుగు గ్రామానికి చెందిన గుర్రం సతీష్ అనే యువకుడు ప్రమాద వశాత్తు ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడగా ఆయన హైదరాబాద్‌లోని నీమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించి అతని కుటుంబాని భరోసాగా మంత్రి శ్రీధర్‌బాబు నిలిచారు. ట్రాక్టర్ ప్రమాదంలో గాయపడిన సతీష్‌ను నీమ్స్ లో చేర్పించగా అతనికి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించటంతో పాటు ఆసుపత్రిలో ఏలాంటి ఇబ్బందులు లేకుండా అన్నివిధాలుగా జాగ్రత్తలు మంత్రి శ్రీదర్‌బాబు తీసుకున్నాడు.. అదేవిధంగా ఆదివారం ఆసుపత్రి డిశ్చార్జీ కాగా అతనికి అంబులెన్సు ఏర్పాటుచేసి ఇంటివద్దకు తీసుకెళ్లేవిధంగా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సతీష్‌తో పాటు అతని కుటుంబ సభ్యులు శ్రీధర్‌బాబు తమ కుటుంబంపైన చూపిన అభిమానాన్ని మరువలేమన్నారు. జీవితాంతం తాము శ్రీధర్‌బాబుకు రుణపడి ఉంటామని తెలిపారు.

# ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు ఘన స్వాగతం

### - జిల్లెల్ల నుంచి వేములవాడ రాజన్న దేవాలయం వరకు భారీ బైక్ ర్యాలీ, గజమాలతో ఘన సత్కారాలతో స్వాగతం

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శాసన సభ్యుడు ఆది శ్రీనివాస్ ప్రభుత్వ విప్‌గా నియమితులైన తర్వాత తొలిసారి సొంత నియోజక వర్గంకు ఆదివారం వచ్చిన సందర్భంగా తంగళ్ళపల్లి మండలం జిల్లెల్ల క్రాసింగ్ వద్ద నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు మండల నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు పుష్ప గుచ్చం అందించి ఆది శ్రీనివాస్‌కు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. దక్షిణ కాశీగా ప్రసిద్ధి గాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం ఉన్నటువంటి ప్రాంత ఎమ్మెల్యేకు ప్రభుత్వ విప్ రావడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని, దీనికి ప్రత్యేక కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో ఆది శ్రీనివాస్ నాయకత్వంలో నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో ముందుంచాలని వారు ఆకాంక్షించారు. నియోజక వర్గంలోని వివిధ గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ విప్‌గా తోడ్పాటు అలందించాలని కోరారు. జిల్లెల్ల నుంచి వేములవాడ రాజన్న దేవాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు గజమాలతో సత్కరించారు. అనంతరం నేరుగా శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు. మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసిన డీఎస్పీ నాగేంద్ర చారి

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విప్‌గా నియమించిన తరువాత మొదటి సారిగా ఆదివారం వేములవాడకు చేరుకున్నారు. వేములవాడలోని ఆయన నివాసంలో స్థానిక డీఎస్పీ నాగేంద్ర చారి మర్యాద పూర్వక ంగా కలిసి పూలమొక్కను అం దించ ారు. నియోజక వర్గ ంలో లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని డీఎస్పీకి ఆది సూచించారు.

# మంథని వార్త



# మంథనిలో ఘనంగా పెన్షనర్ల దినోత్సవ వేడుకలు

మంథని - ప్రభాతవార్త



అఖిల భారత 41వ పెన్షనర్ల దినోత్స వాన్ని పురస్కరించుకుని ఆదివారం మంథనిలో పెన్షనర్ల సంఘం ఆధ్వర ్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. స్థానిక సీతారామా సేవాసదన్ ఆధ్వర్యంలో పలువురు పెన్షనర్లను సన్మానించారు. మంథని పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి కొమురోజు శ్రీనివాస్ ఆద్వర ్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా అద ్యక్షుడు బానుపట్ల సుధాకర్‌రెడ్డి, తనుగుల విజయకుమార్‌తో పాటు పలువురు పెన్షనర్లు పాల్గొనగా 15మంది పెన్షనర్లకు సన్మానించారు.

# అభిమాన నాయకునికి సైకత శిల్పం ఏర్పాటు

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



మంథని నుండి 5వ సారి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా విజయం సాధించిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబు రాష్ట్ర మంత్రిగా భాద్యతలు స్వీకరించి తొలిసారి మంథనికి విచ్చేసు ్తన్న సందర్భంగా కమాన్‌పూర్ మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో మంత్రి శ్రీదర్‌బాబు బారీ సైకత శిల్పాన్ని ఏర్పాటు చేశారు. కమాన్‌పూర్ ఎక్స్ రోడ్డులో ప్రత్యేకంగా తీసుకవచ్చిన ఇసుకతో సైకత శిల్పి ద్వార శ్రీధర్‌బాబు చిత్రపటాన్ని నిర్మాణం చేశారు. తొలిసారిగా మంత్రి హోదాలో మంథనికి వస్తున్న శ్రీధర్‌బాబు ఈ సైకత శిల్పాని ్న వీక్షించనున్నారు. దీని కోసం తగిన ఏర్పాట్లు మండల కాంగ్రెస్ పార్టీ చేసింది.

# మహాపాదయాత్ర పూర్తి చేసుకున్న అయ్యప్ప స్వాములకుక సన్మానం

మంథని - ప్రభాతవార్త



మంథని నుండి శబరిమలైకు మహాపాదయాత్ర చేపట్టి శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకుని తిరిగి మంథనికి చేరుకున్న పట్టణానికి చెందిన కాయితోజు సమ్మయ్య, అనిల్ స్వాములకు మంథనిలోని అయ్యప్ప దీక్షా పరులు, భక్తులు ఆదివారం ఘన స్వాగతం పలికారు. స్థానిక అయ్యప్ప ఆలయం నుండి స్వామివారి శరణుగోషతో ర్యాలీఆ ఊరేగింపుగా వెళ్లి స్వాగతం పలికి వారిని ఆలయానికి తీసుకవచ్చారు. స్వామివారి దర్శన అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా పాదయాత్ర పూర్తి చేసుకున్న స్వాములు మాట్లాడుతూ అయ్యప్పస్వామి కృపతో తాము మహాపాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు ఒడ్నాల శ్రీనివాస్, భద్రయ్యస్వామి, ఐలయ్యస్వామి తదితరులు ఉన్నారు

# జిల్లాలో అభివృద్ధి ఆగదు

- ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తాం
- ప్రజల కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటాం
- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- సిరిసిల్లలో ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు

**సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 17, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ఆగవని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్పష్టం చేశారు. ప్రభుత్వ విప్‌గా బాద్యతలు చేపట్టిన తరువాత మొదటిసారిగా జిల్లా కేంద్రానికి వచ్చిన ఆది శ్రీనివాస్‌కు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కెకె ఆద్వర్యంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. సిరిసిల్ల పట్టణంలోని మానేరు బ్రిడ్జి వద్దకు పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు తరలివచ్చారు. కొండా లక్ష్మణ్ బాపుజీ, మహాత్మా గాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, నేతన్నల విగ్రహాలకు ఆది శ్రీనివాస్ పూల మాలలు వేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో అభివృద్ధి సమగ్రంగా జరుగు తుందని తెలిపారు. పేద ప్రజల అభ్యు న్నతికి పాటుపడేది, రైతు సంక్షేమానికి కృషి చేసేది, పేద, బడుగు వర్గాల ప్రజలకు అండగా ఉండేది కాంగ్రెస్ పార్టీ అని ప్రజలు నమ్మి తొమ్మిదిన్నర ఏండ్ల బిఆర్ఎస్ అరాచాచాలకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని తెలిపారు. ప్రతిపక్షంలో కూర్చోన్న వారికి ఇంకా అదికారంలో ఉన్నమన్న భ్రమల్లో ఉన్నారని విమర్శించారు. యువతి, యువకులు గంజాయికి అలవాటు పడకుండ రాష్ట్రాన్ని గంజాయి రహిత రాష్ట్రంగా మార్చు తుందన్నారు. అధి కారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని ఇందులో బాగంగా ఇప్పటికే సోనియా గాంధీ పుట్టిన రోజున రెండు గ్యారంటీలు అమలు చేయడం జరిగిందన్నారు. అభివృద్ధికి నోచుకోని పథకాలను అమలులోకి తీసుకువచ్చే బాద్యత కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. సిరిసిల్ల, వేములవాడ నియోజకవర్గాల్లో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్ని తూచా తప్పకుండ అమలు చేసి పేద ప్రజల మనసులను గెలుచుకుని ప్రజలకు అండగా ఉంటామని తెలిపారు. వంద రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తుందని ప్రతిపక్ష పార్టీలు ఇప్పుడే ఉలిక్కిపడే అవసరం లేదన్నారు. ప్రగతి భవన్ గేట్లను కూల్చివేసి ప్రజాభవన్‌గా మార్చేసరికి బిఆర్ఎస్ నాయకలకు మింగుడు పడడం లేదన్నారు. తనకు ఘన స్వాగతం పలికిన ప్రతి ఒక్క కార్యకర్తకు, నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి కెకె మహేందర్ రెడ్డి, పట్టణ అద్యక్షులు చొప్పదండి ప్రకాష్, నాయకులు నాగుల సత్యనారాయణ గౌడ్, సంగీతం శ్రీనివాస్, గడ్డం నర్సయ్య, మ్యాన ప్రసాద్, సామల దేవదాస్, గొనే ఎల్లప్ప, చక్రదర్ రెడ్డి, మహిళ కాంగ్రెస్ నాయకురాళ్ల కాముని వనిత, కల్లూరి చందన తదితరులు పాల్గొన్నారు.





# మంత్రి శ్రీధర్‌బాబుకు కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు ఘనస్వాగతం

- బీఆర్ఎస్, బీజేపీ రెండు ఒక్కటే
- కష్టకాలంలో పని చేసిన కార్యకర్తలకు న్యాయం చేస్తాం
- మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** దుద్దిల్ల శ్రీధర్ బాబు సమాచార సాంకేతిక, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులుగా పదవీ బాధ్యతలు చేపట్టి మొట్టమొదటి సారిగా మంథనికి కరీంనగర్ మీదుగా వెళ్తున్న క్రమంలో కరీంనగర్ బైపాస్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు వందల మంది పెద్ద ఎత్తున స్వాగతం పలకడం జరిగింది. అందరూ పూల మాలలతో శాలువాలతో మంత్రిని సన్మానించి, అనంతరం బైక్ ర్యాలీతో తరలి వెళ్ళడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. ప్రజలకిచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు పరచితీరుతామని, ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పది లక్షల వరకు ఉచిత చికిత్స సౌకర్యం కల్పించామని, మిగితా అన్ని కూడా అమలు పరుస్తామని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి కష్టకాలంలో పనిచేసిన నరేందర్ రెడ్డితో పాటు ఇతర నాయకులకు సరైన అవకాశం కల్పిస్తామని, ఇక్కడి నుండి పోటీ చేసిన పురుమళ్ళ శ్రీనివాస్‌కు సహకరించిన అందరిని గుర్తు పెట్టుకుంటాని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నగర నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప ఓట్లతో ఓడిపోవడం బాధాకరం

- మద్యం, డబ్బు పంపిణీకి స్వస్తి పలికాం
- బిజెపి కార్యకర్తలు ఎవరూ అధైర్య పడవద్దు - ఎంపి అర్వింద్ ధర్మపురి

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** కోరుట్ల నియోజకవర్గ శాసన సభ ఎన్నికల్లో బిజెపి పార్టీ స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోవడం బాధాకరమని కానీ ఈ ఎన్నికల్లో బిజెపి మద్యం, డబ్బుల పంపిణీకి స్వస్తి పలికిందని ఓటమితో బిజెపి కార్యకర్తలు ఎవరూ అధైర్య పడవద్దని ఎంపి ధర్మపురి అర్వింద్ బిజెపి నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఆదివారం పట్టణంలోని నరేంధర్‌రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసని నియోజకవర్గ బిజెపి నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఎంపి అర్వింద్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ డబ్బులు ఖర్చు పెట్టకుండా 61వేల ఓట్లు సాధించడం బిజెపి పార్టీ బలోపేతంగానే ఉందని చెప్పడానికి నిదర్శనమని ప్రత్యర్థి అభ్యర్థి డబ్బులు, మద్యం విచ్చలవిడిగా పంచి గెలుపొందారాని నిజాయితీ గల పార్టీగా బిజెపి ప్రజల్లో ఉందని డబ్బులు పంచకుండా 8 స్థానాలను రాష్ట్రంలో బిజెపి సాధించిదని తెలిపారు. అలాగే 18 స్థానాల్లో రెండో స్థానాల్లో ఉన్నామని రాబోయే సర్పంచ్, ఎంపిటిసి ఎన్నికల్లో బిజెపి కార్యకర్తలు మరింత కృషితో ముందుండి బిజెపి అభ్యర్థుల గెలుపు కృషి చేయాలన్నారు. ఏ సమస్య ఉన్నా ముందుండి ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటామని నిరాశ పడవద్దని ధర్మపురి ఫౌండేషన్ కింద నియోజకవర్గంలో పేద కుటుంబాలు అలాగే ఇటీవల కార్యకర్తల కుటుంబాల్లో అపదలు రావడంవాటికి ఫౌండేషన్ కింద ఆర్థిక సాయం చెక్కులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు మొరంపల్లి సత్యనారాయణ, పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, బిజెపి నాయకులు యాదగిరి బాబు, డా.రఘు, వడ్డేపల్లి శ్రీనివాస్, ఆకుల గంగు, దొనికల నవీన్, గుంటుక సదాశివ్, జెఎన్ సునీత, సురభి నవీన్, గంగారెడ్డి, నరేంధర్‌రెడ్డి, ఇల్లెందుల శ్రీనివాస్, సుంకేటి విజయ్, ఆర్మూర్ రంజిత్, కలికోట శ్రీకాంత్ మన్నెగంగాధర్, తదితరులు పాల్గొన్నారు.



# శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం

మొదటి పేజి తరువాయి...

ఈ సందర్భంగా డీఎస్పీ నాగేంద్ర చారి మాట్లాడుతూ ప్రజల రక్షణ గురించి ప్రజలలో భద్రతా భావం సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ కల్పించడం, ప్రజల యొక్క సమస్యలను ఈ కార్యక్రమం ద్వారా నేరుగా తెలుసుకొనే అవకాశం ఉంటుందని అన్నారు. పట్టణ, గ్రామంలో, కాలనీలో ఎవరైనా కొత్త వ్యక్తులు, నేరస్తులు కానీ వచ్చి షెల్టర్ తీసుకుంటున్నారా అనే విషయం కూడా తెలుస్తుందని, నేర రహిత గ్రామాలుగా చేయాలనే జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అలాగే మాదక ద్రవ్యాలను, గంజాయి వంటి మత్తు పదార్థాలను, పేలుడు పదార్థాలను నివృత్తి చేయగల జాగిలాలచే విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎలాంటి ధ్రువీకరణ పత్రాలు, సరైన నెంబర్ ప్లేట్స్ లేని 15 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. వాహనాలు నడిపే ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా వాహనాలకు ఆర్‌సి, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. గ్రామాల్లో ఎవరైనా అనుమానస్పదంగా తిరుగుతూ ఉంటే వెంటనే పోలీసులకు ఫోన్ చేయాలని, లేదా డయల్ 100 కాల్‌కు ఫోన్ చేసినచో వెంటనే చర్యలు తీసుకుంటామని అన్నారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కోసం సిసి కెమరాలను అమర్చుకోవాలని, ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతాపరమైన అంశాలలో, నేరాల నియంత్రణలో సిసి కెమరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ముబైల్ ఫోన్ పోయిన, చోరీకి గురైనా డబ్లూడబ్ల్యూడబ్ల్యూ. సిఇఐఆర్.జిఓవి.ఇన్ పోర్టల్ నందు ఫిర్యాదు చేయాలని, పోగొట్టుకున్న ఫోన్‌ను త్వరితగతిన రికవరీ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని తరుచుగా నిర్వహిస్తామని, చట్ట వ్యతిరేక కార్యక్రమాలు అయిన, గంజాయి, గుడుంబా రవాణా విక్రయాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ కిరణ్ కుమార్, ఎస్ఐలు అశోక్, రాజేష్, ఆర్ఎస్ఐలు, డిస్ట్రిక్ట్ గార్డ్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




వార్త
విలేకరులు కావలెను

ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత

జగిత్యాల జిల్లా : బుగ్గారం, గొల్లపల్లి
పెద్దపల్లి జిల్లా : ధర్మారం
సిరిసిల్ల జిల్లా : వీర్నపల్లి, బోయినపల్లి
కరీంనగర్ జిల్లా : కరీంనగర్ టౌన్, కరీంనగర్ క్రైం, హుజూరాబాద్ టౌన్, హుజూరాబాద్ రూరల్, సైదాపూర్, గన్నేరువరం

సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364